


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం


ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 105 | మంగళవారం 9 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 105 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 9 TUESDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00


## పారిపోలేదు.. పరుగులు పెట్టిస్తున్నా..! జగన్‌కు చంద్రబాబు పంచ్..!



అమరావతి: ఏపీలో కూటమి సర్కార్ పనితీరు, హామీల అమలుపై తాజాగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన విమర్శలకు సీఎం చంద్రబాబు ఇవాళ ఘాటు కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధిపై ఇవాళ ఆయన మరో ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఇందులో రంగాల వారీగా అభివృద్ధి ఎలా ఉందో వివరించారు. దీంతో పాటు జగన్ చేసిన విమర్శలను తప్పుబడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మొత్తంగా విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని స్పష్టం చేశారు.ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్రస్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. చేయలేమని మేం పారిపోవటం లేదని, రాష్ట్రాన్ని పరుగులు పెట్టించేలా చూస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టామన్నారు.సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లి, వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకొచ్చామన్నారు.గాడితప్పిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించామన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లారు. చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోందన్నారు. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకూ అవగాహన రావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికానికి సంబంధించి నమోదైన గణాంకాలను సీఎం విడుదల చేశారు.రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్డీపీ మొత్తంగా 11.28 శాతం వృద్ధి సాధించి రూ.4,00,377 కోట్లుగా నమోదైంది. ఇదే సమయానికి భారతదేశ జీడీపీ 8.7 శాతంగా ఉంది. గత ఏడాది 2వ త్రైమాసికంలో రాష్ట్ర జీఎస్డీపీ 10.17 శాతంగా ఉంది. దీని విలువ రూ.3,59,778గా ఉంది. అంటే ఈ త్రైమాసికంలో జీఎస్డీపీ గత ఏడాదితో పోల్చుకుంటే 1.11 శాతం పెరిగింది.2వ క్వార్టర్‌కి రాష్ట్ర జీవీఏ 11.30 శాతం ఉండగా, జాతీయ జీవీఏ 8.7 శాతంగా నమోదైంది. రాష్ట్రంలో వ్యవసాయ-అనుబంధ రంగాల జీవీఏ 10.70 శాతం , పరిశ్రమల రంగం 12.20 శాతం, సేవల రంగం 11.30 శాతం వృద్ధి నమోదైంది. జాతీయ స్థాయిలో జీవీఏ వృద్ధి వ్యవసాయ రంగం 1.8 శాతం, పరిశ్రమల రంగం 8.5 శాతం, సేవల రంగం 10.6 శాతంగా ఉంది.

## 50 పైసలు, రూ.1, రూ.2 నాణేలు చెల్లుబాటు అవుతాయి: ఆర్బీఐ

- నాణేలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నం చేసిన ఆర్బీఐ
- వాట్సాప్ ద్వారా వ్యక్తిగత సందేశాలు పంపిస్తున్న ఆర్బీఐ
- 50 పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చెల్లుబాటు



అమరావతి: 50 పైసల నాణేంతో సహా వివిధ విలువలు కలిగిన నాణేలు, నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టం చేసింది. నకిలీ నోట్ల గుర్తింపు, కరెన్సీకి సంబంధించిన అపోహల గురించి ప్రజలకు ఆర్బీఐ ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉంటుంది. తాజాగా, నాణేలపై ప్రజల నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా వాట్సాప్ ద్వారా వ్యక్తిగత సందేశాలు పంపుతోంది. నాణేలపై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను రూపొందించింది. ఈ వీడియో ప్రకారం, ఒక కొనుగోలుదారు రూ.10 నాణేన్ని తీసుకువస్తే, దుకాణదారు అది చెల్లదని చెబుతాడు. అయితే ఆ నాణేలు చెల్లుబాటు అవుతాయని కొనుగోలుదారుడు దుకాణదారుకు సమాధానమిస్తాడు. చివరగా, అన్నీ నాణేలు చెల్లుబాటు అవుతాయని రూ.10 నాణేంతో మాట్లాడిస్తున్నట్లుగా ఈ వీడియో ఉంటుంది.నాణేలు వేర్వేరు డిజైన్‌లతో ఉన్నప్పటికీ అవన్నీ చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ ఈ వీడియో ద్వారా స్పష్టం చేసింది. 50 పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ తెలిపింది. నాణేల గురించి తప్పుదోవ పట్టించే సమాచారం లేదా వదంతులను నమ్మవద్దని సూచించింది. వ్యాపారులు కూడా సంకోచించకుండా ప్రజల నుంచి నాణేలను స్వీకరించాలని ఆర్బీఐ విజ్ఞప్తి చేసింది.

## తిరుపతి ఘటనపై హోంమంత్రి అనిత సీరియస్..



అమరావతి:తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హోంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా సాక్ష్యాధారాలు, ఇతర కీలక సమాచారం సేకరించేందుకు ఒక ప్రత్యేక పోలీసు బృందాన్ని ఒడిశాకు పంపినట్లు అనిత వెల్లడించారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆమె హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను హోంమంత్రి ఆదేశించారు.

## జగన్ చేజారుతున్న కడప, అనూహ్య పరిణామాలు..!



అమరావతి: కడప కేంద్రం కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ సీఎం జగన్ సొంత జిల్లా లో ఊహించని రాజకీయం తెర మీదకు వస్తోంది. కాంగ్రెస్ కు రాజీనామా చేసిన తరువాత రికార్డు మెజార్టీతో కడప ఎంపీగా గెలిచిన జగన్.. తరువాత జిల్లాలో పట్టు కొనసాగించారు. 2024 ఎన్నికల్లో సొంత జిల్లాలోనూ ఊహించని ఫలితాలు వచ్చాయి. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలోనూ వైసీపీ ఓడిపోయింది. కాగా.. ఇప్పుడు కడప పైన కూటమి పట్టు బిగుస్తోంది. ఈ నెల 11న కడప కేంద్రంగా కీలక నిర?యానికి ముహూర్తం ఖరారైంది.కడప కేంద్రంగా కూటమి నేతలు జగన్ సమర్థతకు పరీక్ష పెడుతున్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక తరువాత ఇప్పుడు నేరుగా కడప లోనే జగన్ పార్టీకి చెక్ పెట్టాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా ఇప్పుడు కడప మేయర్ ఎన్నిక ప్రతిష‘త్మకంగా మారుతోంది. కడప నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు.ఈ నెల 11వ తేదీన కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఎక్స్ అఫీషియో సభ్యులు అందరూ కూడా ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని తెలియజేస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ 2 రోజుల కిందటే కడప మేయర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు జాయింట్ కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చారు.కొద్ది రోజుల క్రితం వైసీపీ నేత సురేష్ బాబును మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సురేష్ బాబును పదవి నుంచి తొలగించింది. డిప్యూటీ మేయర్?గా ఉన్న ముంతాజ్ బేగంను నియమించారు. అయితే మరో 5 నెలల పాలకవర్గం పదవీకాలం గడువు ముగుస్తున్న నేపథ్యంలో నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయటానికి తీర్మానాలు తప్పనిసరని భావించి మేయర్ ఎన్నిక అనివార్యమైంది.ఈ మేరకు ఎన్నికల కమిషన్ మేయర్ పదవి కోసం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్?పై సురేష్ బాబు హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన వేసిన పిటిషన్?పై ఈ నెల 9వ తేదీన హైకోర్టు విచారణ జరపనుంది. ఇప్పటికే ఒకసారి పదవి నుంచి తొలగించినప్పటికీ, కోర్టు ఆదేశాల వల్ల తిరిగి వాదనకు అవకాశం ఇచ్చారు. వైసీపీ కోర్టు వైపు చూస్తుండగా.. కూటమి నేతలు తమ ప్రణాళికలు అమలు చేసేందుకు సిద్ధం అవుతు న్నారు. దీంతో.. కడప కేంద్రంగా చోటు చేసుకునే రాజకీయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ : కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె. శంకర అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు.1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా, శంకర పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది.

## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం... హైదరాబాదులో మరో 112 విమానాలు రద్దు



అమరావతి: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇండిగో ప్రయాణికుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. వరుసగా ఏడో రోజైన సోమవారం కూడా ఇండిగో సంస్థ ఏకంగా 112 విమాన సర్వీసులను రద్దు చేసింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.డిసెంబర్ 2 నుంచి ఇప్పటివరకు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఇండిగో 600కు పైగా విమానాలను రద్దు చేసింది. ఆదివారం 126 సర్వీసులు రద్దు కాగా, డిసెంబర్ 5న అత్యధికంగా 155 విమానాలను నిలిపివేసింది. వరుసగా ఐదో రోజు రద్దయిన విమానాల సంఖ్య 100 దాటడం గమనార్హం. విమానాలు అకస్మాత్తుగా రద్దు కావడంతో వందలాది మంది ప్రయాణికులు విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. సిబ్బందిని సంప్రదిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐఎస్ఎఫ్ బలగాలు ఎయిర్‌పోర్ట్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి.ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, విశాఖపట్నం, గోవా వంటి కీలక మార్గాల్లో సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిట్ నిబంధనల వల్లే ఈ సంక్షోభం తలెత్తిందని ఇండిగో చెబుతోంది. ఈ నిబంధనల ప్రకారం పైలట్ల విశ్రాంతి సమయం పెరగడమే ఇందుకు కారణమని పేర్కొంది.మరోవైపు, ప్రయాణికులకు కాస్త ఊరటనిస్తూ డిసెంబర్ 15 వరకు చేసుకున్న బుకింగ్‌లకు సంబంధించి విమానాల రద్దు, రీషెడ్యూలింగ్‌పై ఎలాంటి అదనపు రుసుములు ఉండవని ఇండిగో ప్రకటించింది. కాగా, ఇండిగో అభ్యర్థన మేరకు డీజీసీఏ ఈ నిబంధనల నుంచి ఫిబ్రవరి 10 వరకు తాత్కాలిక సడలింపులు ఇచ్చింది.

## ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం: రామ్మోహన్ నాయుడు



అమరావతి: దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇది పూర్తిగా ఇండిగో సంస్థ అంతర్గత సమస్యల వల్లే తలెత్తిందని, ప్రభుత్వ నిబంధనల వల్ల కాదని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు."ఇండిగో సంక్షోభాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలో ఉన్న లోపాలే. కొత్తగా తెచ్చిన విమాన సిబ్బంది పనివేళల పరిమితి నిబంధనలతో ఎలాంటి సంబంధం లేదు" అని రామ్మోహన్ నాయుడు వివరించారు. అందరితో చర్చించిన తర్వాతే ఈ నిబంధనలు రూపొందించామని, డిసెంబర్ 3 వరకు సర్వీసులు సజావుగానే నడిచాయని గుర్తుచేశారు.ఈ సంక్షోభం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న తీవ్ర అసౌకర్యానికి చింతిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో, విమాన టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సభకు హామీ ఇచ్చారు.అయితే, మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంతో విపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం మధ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రస్తుతం సమావేశాలు కొనసాగుతున్నాయి.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేక ప్రణాళిక

- ప్రధాన రహదారులున్న 19 పోలీస్ స్టేషన్ ల పరిధిలో ప్రత్యేక బృందాలు
- ఎస్‌బి-2 ఇన్స్పెక్టర్ నేతృత్వంలో బృందాల కార్యకలాపాలు
- డిపిఓలో 9 ప్రత్యేక బృందాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 08 : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించేందుకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా జిల్లాలోని ప్రధాన రహదారుల పరిధిలో ఉన్న 19 పోలీస్ స్టేషన్లను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నియంత్రణ కోసం తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారికి సిసిఎస్ పి.జగదీష్ నాయక్, ఎస్బి 2 ఇన్స్పెక్టర్ ఎం రాంబాబు లతో సోమవారం డిపిఓలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో నుంచి మూడు జాతీయ రహదారులు వెళుతున్నాయని, రాబోయే రోజులలో మరో రహదారి అందుబాటులోకి రానుందని, జిల్లాలో జరిగే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జాతీయ రహదారులలోనే నమోదవుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించడంలో భాగంగా తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు నేషనల్ హైవే సిబ్బంది, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థల నుండి వాలంటీర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరందరికీ డిపిఓలో శిక్షణ ఇచ్చి, రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటం, ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకుని బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం, హెల్మెట్%-%సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించడం, హైవే ప్రాంతాల్లో ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి బృందానికి రేడియం జాకెట్లు, ఎలక్ట్రిక్ బాటన్‌లు, టార్చ్ లైట్లు, కోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ బృందాలన్నింటినీ ఎస్‌బి%-%2 ఇన్స్పెక్టర్ మరియు సిసిఎస్%-%డీఎస్పీ పర్యవేక్షిస్తారని చెప్పారు. రహదారులపై ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే దానికి గల కారణాలను కూడా ఈ బృందాలు తెలుసుకుని, పై అధికారులకు నివేదిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ బృందాల విధులు నిర్వహించే ముఖ్య ప్రాంతాలు%ౌ% పెనుమూడి వంతెన, రెడ్డిపాలెం టోల్ ప్లాజా, కర్లపాలెం క్రాస్ రోడ్, చీరాలలో మన్నం అపార్ట్‌మెంట్ వద్ద , చిన్నగంజాం టోల్ ప్లాజా, బొల్లాపల్లి టోల్ ప్లాజా, మేదరమెట్ల క్రాస్ రోడ్స్, సంతమాగులూరు టోల్ ప్లాజా, అద్దంకి పట్టణం పరిసర ప్రాంతాలు గా నిర్ణయి0చారు. ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటితో పాటు ఆరు రోడ్ సేఫ్టీ వెహికల్స్‌తో కూడా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజలకు క్షేమకరమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించటం బాపట్ల పోలీసుల ప్రధాన లక్ష్యమని, దీనికి ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఆన్లైన్లో పంపిన సమస్యల అర్జీలను పరిశీలించని అధికారులపై చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 08 : ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యల పరిష్కార అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి వాటికి పరిష్కారం చూపాలని జిల్లా



కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యల అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు ఆన్లైన్లో పంపించినప్పటికీ వాటిని కొంతమంది అధికారులు చూడటం లేదని, అట్లు చూడని వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. జిల్లా, మండలం, కార్యాలయ లవారీగా ప్రజా సమస్యల అర్జీల పై ఆయన ఆరా తీశారు. మార్టూరు మండలంలో ఎక్కువగా అర్జీలు రావటానికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. అర్జీలను ఫ్రీ ఆడిట్ చేయుటలో కొన్ని మండలాల పనితీరు సరిగా లేదని, వాటికి సంబంధించిన జిల్లా అధికారులు



పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్య ప్రముఖుల నుండి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో నాణ్యమైన చక్కని ఎండార్స్మెంట్ ద్వారా అర్జీదారునికి అందజేయాలని, అర్జీల ఆడిటింగ్ విషయంలో అర్జిదారునికి అవగాహన కల్పించే విధంగా, అదే సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలపై, కార్యాలయాల పనితీరుపై ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక అంశాలు జోడిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, అధికారులు వారి శాఖ నిర్వహించే పనులపై సమగ్ర సమాచారాన్ని కలిగి ఉండాలని, ప్రభుత్వం అడిగే ప్రశ్నలకు స్పందించని అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి అన్ని విషయాలలో జిల్లాను మూడో స్థానంలో, అంతకంటే పై స్థాయిలో ఉంచే విధంగా పనిచేయాలని, అట్లు జరిగన పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పిడి డిఆర్డిఏ లవన్న, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి 65 మంది అర్జీదారులు

రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 08 : బాపట్ల జిల్లా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం ఈ వారం కూడా స్పందనతో కొనసాగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిసిఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్ అర్జీదారుల నుండి వ్రాతపూర్వక పిర్యాదులను స్వయంగా స్వీకరించారు. అనంతరం ప్రతి అర్జీదారుతో ముఖాముఖీ మాట్లాడి సమస్యల వివరాలు





తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చట్టపరమైన పరిమితుల్లో త్వరితగతిన పరిష్కరిస్తామని డీఎస్పీ భరోసా ఇచ్చారు. కుటుంబ కలహాలు, భూభాగ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలను కలుపుకుని మొత్తం 65 అర్జీలు స్వీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పి.జి.ఆర్.ఎస్ సెల్ మహిళా ఎస్.ఐ లక్ష్మీరాజ్యం, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వరి పంటకు సులభతరంగా గోనె సంచులు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది

రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 08 : ధాన్యం విక్రయించే రైతులకు గోనె సంచులు ఉచితంగా ఇవ్వాలని, గోనె సంచులు తెచ్చుకున్న వారికి అధికారులే నగదు చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ధాన్యం విక్రయించడానికి రైతులే స్వయంగా గోనె సంచులు తెచ్చుకుంటే ప్రభుత్వం నగదు చెల్లిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వరి పంటకు సులభతరంగా గోనె సంచులు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతులు స్వయంగా గోనె సంచులు తెచ్చుకుంటే ఒక్కొక్క సంచికి రూ.4.74లు చొప్పున ప్రభుత్వమే నగదు ఇస్తుందన్నారు. గోనెసంచుల గురించి రైతులు చింతించాల్సిన అవసరం లేదన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటివరకు 2,546 మంది రైతుల నుంచి 15,605





మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. 75 కేజీల పరిమాణం ఉన్న ఎనిమిది లక్షల గోనె సంచులను రైతు సేవ కేంద్రాలకు పంపామన్నారు. మరో 14.93 లక్షల గోనె సంచులు మిల్లర్ల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు అవసరమైన అన్ని గోనె సంచులు జిల్లాలో ఉన్నాయని వివరించారు. 76 మిల్లులు ధాన్యం కొనుగోలులో పాల్గొంటున్నాయన్నారు. బ్యాంకు పూచికత కింద రూ.100 కోట్లు మిల్లర్లు చెల్లించాలని లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ.43 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాయన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి జమీర్ బాషా, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్




అమరావతి: విమాన సర్వీసులు నడపలేక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఇండిగో ఎయిర్ లైన్స్ ఇప్పటివరకు పలువురు ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్ చేసింది. మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం వల్ల నవంబర్ 21 నుంచి డిసెంబూర్ 1 వరకు 9,55,591 టిక్కెట్లు రద్దయినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. వీటి విలువలో రూ.827 కోట్లు రిఫండ్ చేసినట్లు పేర్కొంది. డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు కాగా, రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.విమానాల సర్వీసుల రద్దు వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 9,000 బ్యాకేజీలు నిలిచిపోయినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాటిలో 4,500 బ్యాగులను ఇప్పటికే ప్రయాణికులకు అందజేసినట్లు తెలిపింది. వచ్చే 36 గంటల్లో మిగిలిన వాటిని డెలివరీ చేసేందుకు ఇండిగో ఏర్పాటు చేస్తోంది. సోమవారం మొత్తం 500 సర్వీసులు రద్దయ్యాయని వెల్లడించింది.ఇదిలా ఉండగా, సర్వీసుల పునరుద్ధరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తమ మాతృసంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ ప్రత్యేకంగా ఒక క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు ఇండిగో తెలిపింది. డిసెంబర్ 4న జరిగిన బోర్డు సమావేశంలో దీని ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# దొంగతనం చేసిన వ్యక్తే పశ్చాత్తాపం చెందుతుంటే... జగన్ ఇంకా వెనకేసుకొస్తున్నారు: మంత్రి మండిపల్లి

అమరావతి: తిరుమల పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తి పశ్చాత్తాపపడుతుంటే, దానిని మాజీ సీఎం జగన్ 'చిన్న తప్పు'గా అభివరి?ంచి వెనకేసుకురావడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరకామణి కేసులో అసలు ఎవరిని రక్షించడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. ఈ కేసు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ఫిర్యాదుదారుడైన సీఐ సతీష్ కుమార్ మరణంపై కూడా విచారణ కొనసాగుతో ందని, త్వరలోనే అన్ని నిజాలు బయటకు వస్తాయని స్పష్టం చేశారు.గతంలో చేసిన పాపాలే నేడు వైసీపీని వెంటాడుతున్నాయని, వాటి నుంచి బయటపడేందుకు జగన్ ఆపసోపాలు పడుతున్నారని రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. జీవితాంతం సీఎంగా ఉంటానని, తన ఫొటో ఇంట్లో పెట్టుకోమని చెప్పిన జగన్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను విమర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**గంజాయి, డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం**

జగన్ హయాంలో పదేళ్ల చిన్నారుల నుంచి వ ృద్ధుల వరకు



గంజాయి, డ్రగ్స్‌కు బానిసలయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖకు చెందిన గంజాయి సరఫరాదారు పులగం కొండారెడ్డిని సైతం జగన్ సమర్థించడం దారుణమన్నారు. "ఇంజినీరింగ్ విద్యార్థులకు, చిన్న పిల్లలకు డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లు కూడా జగన్ ద ృష్టిలో అమాయకులేనా? సొంత బాబాయ్‌ని చంపిన వారిని వెనకేసుకొచ్చిన చరిత్ర ఆయనది" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యువత భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం 'ఈగల్' ) అనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందని, రౌడీషీటర్లు, డ్రగ్స్ సరఫరాదారులపై ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు. లిక్కర్ స్కాంలో జగన్ పాత్ర ఉందని ఆరోపించిన ఆయన, ఈ కేసులో రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి లాంటి వారు అరెస్టయ్యారని, ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

**'బ్రాండ్ సీబీఎన్'తో దూసుకెళుతున్న రాష్ట్రం**

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిని పరిశ్రమలు పారిపోయాయని, నేడు 'బ్రాండ్ సీబీఎన్' నినాదంతో రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ల క ృషితో రాష్ట్రం 2047 విజన్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు."కడప స్టీల్ ప్లాంట్ కలను సాకారం చేస్తున్నాం. కర్నూలును డ్రోన్ సిటీగా అభివ ృద్ధి చేస్తున్నాం. ఓర్వకల్లు సెజ్‌లో రిలయన్స్ పెట్టుబడులు పెడుతోంది. కొప్పర్తి సెజ్‌ను రూ.1000-1500 కోట్లతో ఆధునికీకరిస్తున్నాం. వైసీపీ నాశనం చేసిన బ్రాండ్ ఇమేజ్‌ను కూటమి ప్రభుత్వం తిరిగి నిలబెడుతోంది" అని వివరించారు. అమరావతిలో అభివ ృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, పోలవరం పనులను 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. రాజకీయ ప్రమేయం లేకుండా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తూ నాణ్యమైన యూనిఫాం, బ్యాగులు, భోజనం అందిస్తున్నా మని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చూస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# అటల్-మోడీజీ సుపరిపాలన సందేశ్ యాత్ర సన్నాహాలు...

## కాకినాడలో వాజ్పేయ్ విగ్రహ స్థలంపై చర్చ....రాంబాల వెంకటేశ్వరరావు కీలక పాత్ర



కాకినాడ,

అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అటల్ మోడీజీ సుపరిపాలన సందేశ్ యాత్ర సిద్ధాంతాలపై కాకినాడలో సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో బిజెపి నాయకులు సమావేశమై వాజ్పేయి విగ్రహ స్థాపనకు సంబంధించి రెండు,మూడు స్థలాలను సూచించారు. వాజ్పేయి పైన తనకున్న అపారాభిమానంతో ఎమ్మెల్యే నానాజీ విగ్రహానికి తగిన ప్రదేశాన్ని కేటాయించేందుకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, చైల్డ్ అండ్ లేబర్ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో చర్చలు జరిగాయి. అందులో ముఖ్యంగా రాంబాల వెంకటేశ్వరరావు యాత్ర ఏర్పాట్లలో కీలక పాత్ర పోషిస్తూ నాయకులకు సూచనలు అందించారు.బిజెపి నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, పైడా భవన్ ప్రసాద్, రాంబాల వెంకటేశ్వరరావు, పితాని లీలావతి, టిడిపి నాయకులు బొలిశెట్టి వెంకట రామకృష్ణ, పెండెం సత్యనారాయణ, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు నండూరి సత్తిబాబు, ఏడిద కృష్ణ, పక్కి మణి బాలతో పాటు జనసేన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సు డ్రైవర్ కండక్టర్ పై హత్య యత్నం కేసులో ముగ్గురి అరెస్ట్... డి యస్ పీ. గిరిధర్

**నెల్లూరు**

ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరం లోని నక్క లోళ్ల సెంటర్ లో ఒక ప్రయివేట్ సిటీ బస్సు డ్రైవర్ కండక్టర్ల పై జరిగిన హత్య యత్నం కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు నెల్లూరు నగర డి యస్ పీ. గిరిధర్ తెలిపారు నగర డి యస్ పీ. గిరిధర్ ఈ మేరకు వివరాలు తెలిపారు. ఆదివారం సాయంత్రం బాబు ఐస్ క్రీమ్ సెంటర్ లో ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనం అడం పెట్టారని డ్రైవర్ సల్మాన్.కండెక్టర్ లు అడిగారని జరిగిన గొడవ లో డ్రైవర్ కండెక్టర్ ల పై దాడి చేసి హత్య యత్నం చేసిన ఐదు మంది పై హత్య యత్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కండక్టర్ డ్రైవర్ ల పై హత్యాయత్నం కు పాల్పడిన మదన్ శ్రీకాంత్ తేజాల ను అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరుస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంత పేట సిఐ సోమయ్య పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు అరికట్టడానికి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

విశాఖపట్నం, డిసెంబర్ 8: బాల్యవివాహాలు అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్లో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత రాష్ట్రంగా, దేశంగా చేయాలని ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక చేసిందని ఆ ప్రకారం నవంబర్ 27 నుండి మార్చి 8 వరకు మూడు విడతలుగా ఈ కాంపెయిన్ జరుగుతుందన్నారు. నవంబర్ 27 నుండి అన్ని పాఠశాలలు కళాశాలలు, యూనివర్సిటీలలో ప్రతిజ్ఞ చేసి క్యాంపైన్




నిర్వహించాలన్నారు.విద్యార్థుల తో ర్యాలీలు, డిబేట్లు ,పోటీలు నిర్వహించాలని, స్కూల్ అసెంబ్లీలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సందేశాలు ఇవ్వాలన్నారు. పోలీస్ అధికారులు పీసీఎంఏ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పెళ్లిళ్లు జరిగే సమయంలో బాల్యవివాహాలు జరుగుతున్నది లేనిది పరిశీలించాలని, అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బంది ప్రజలలో, స్వయం సహాయక సంఘాలలో అవగాహన కల్పించాలన్నారు. మైనర్లకు పెళ్లిళ్లు జరగకుండా మత పెద్దలు సహకరించాలని, గుడులు, మసీదులు, చర్చిలలో,ప్రతిజ్ఞ, పోస్టర్లు అంటించాలన్నారు. చైల్డ్ లైన్ అధికారులు ఎన్జీవోలు బాలివివాహాలు జరుగుతుంటే నిలుపుదల చేసి వారికి షెల్టర్ కల్పించాలని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే 1098 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహరహిత జిల్లాగా చేయడానికి అందరూ అధికారులు ఎన్జీవోలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డిఆర్ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రామలక్ష్మి ,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు




విశాఖపట్టణం, డిసెంబర్ 08 ః ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సమీక్షించిన ఆయన వివిధ అంశాల్లో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, సమస్యల శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు వస్తే ఇక నుంచి ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఈ సందర్భంగా తేల్చిచెప్పారు. నిర్ణీత సమయంలో ఫిర్యాదుపై చర్య తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే అర్జీదారునికి ఎందుకు పరిష్కారం కాలేదో సహేతుక కారణాలతో వివరించాలని చెప్పారు. సీఎంవో గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆడిట్ బృందాలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు.

**వివిధ సమస్యలపై 292 వినతులు**

సోమవారం కలెక్టరేట్లో జరిగిన పీజీఆర్ఎస్ కు ప్రజలు వివిధ సమస్యలపై 292 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 108 ఉండగా, జీవీఎంసీ 83, పోలీస్ విభాగానికి సంబంధించినవి 18, ఇతర విభాగాలకు చెందినవి 83 ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఏడీసీ వర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 34వ రోజుకు చేరుకున్న అయ్యప్పా, భవాని, సర్వ దీక్ష పరుల ( సద్ది ) అన్నసమారాధన

బంటుమిల్లి


బంటుమిల్లి గ్రామంలోని అయ్యప్పా స్వామి దేవాలయంలో నవంబర్ 5 నుంచి జరుగుతున్న అయ్యప్పా, భవాని, శివ, హనుమా, గోవిందా సర్వ దీక్ష పరుల అన్నసమారాధన ( సద్ది ) కార్యక్రమం బుధవారంకు 34వ రోజుకి చేరుకుంది. ప్రతి రోజు అయ్యప్పా, భవాని, శివ, గోవిందా, మారుతీ స్వామి ఆశీస్సులతో దాతలు సద్ది ఏర్పాటు చేస్తున్నారు. జనవరి 8వ తేదీ వరకు 65 రోజులు నిర్విఘ్నంగా జరిగే ఈ మహా అన్నసమారాధన ( సద్ది ) కార్యక్రమంకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. గత 18 సంవత్సరాలనుండి ఈ సద్ది సమారాధన అయ్యప్పా స్వామి దేవాలయంలో దాతలు, భక్తుల సహాయ సహకారాలతో జరుగుతుంది.



సోమవారం సద్ది ( అన్నసమారాధన ) దాత పెందుర్రు గ్రామస్తులు పత్తి అజయ్ నీ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అయ్యప్పా, భవాని, శివ, శ్రీ వెంకటేశ్వర, ఆంజనేయ దీక్ష దారులు వందల సంఖ్యలో ఈ సద్ది కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సనాతన ధర్మంలో అన్న సమారాధనకు ఎంతో ప్రశాస్యం ఉంది. అటువంటి గొప్ప అన్నదానం 41 రోజులు పైగా బ్రహ్మ చర్యంతో, ఆకుంటిత భక్తి శ్రద్ధలతో, సూర్యోదయం కంటే ముందే స్నానం, పూజా చేసి సాయంత్రం సూర్యా అస్తమయం తర్వాత స్నానం అదికూడా చన్నీటితో చేస్తూ పూజా చేసి నిరంతరం భగవంతుడు నామ స్మరణ చేస్తూ ఉండే దీక్షదారులకు అన్నదానం చేస్తే మరింత పుణ్యం సిద్దిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ మహా యజ్ఞంకు దాతలు ముందుకి వచ్చి ఆలయ కమిటీ సభ్యులను కలిసి తమ వీలయిన సహాయ సహకారాలు అందించి దైవ కార్యంలో పాల్గొనాలని తొలి ఉదయం దినపత్రిక ద్వారా కోరుతున్నాం, 34వ రోజు సద్ది సమారాధనలో అయ్యప్పా దేవాలయం కమిటీ సభ్యులు ఈల్లూరి లీలా కృష్ణా, మలిశెట్టి నాగబాబు, పెందుర్రు రాంబాబు , దేవత రంగనాయకుల గుప్తా, కంచడం వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు........


# న్యాయంపై నమ్మకం - పాఠదారుడికి విజయం

## రామా ఆప్టికల్స్ సీజ్ : కోర్టు ఉత్తర్వులతో సీళ్ళు తొలగింపు...



కాకినాడ:

స్థానిక మెయిన్?ోడ్డులో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న విడోస్ హెూమ్ భవనంలోని షాపింగ్ కాంప్లెక్స్లో 4 షాపులను అద్దెకు తీసుకుని వ్యాపారం చేస్తున్న పాఠదారుడు అద్దె బకాయిలు పెరగడంతో అనేకసార్లు నోటీసులు పంపించినా స్పందించకపోవడంతో ఇటీవల దేవాదాయ శాఖ అధికారులు షాపులను సీజ్ చేశారు. ఈ మేరకు చర్యలు దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలపై చేపట్టినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్ తెలిపారు. నోటీసులు అందజేసిన తర్వాత కూడా బకాయి చెల్లింపులపై స్పష్టత రాకపోవడంతో చట్టపరమైన విధానంలో సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.అయితే, పాఠదారుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు మొత్తం వివరాలను పరిశీలించి విడుదల ఆర్డర్ జారీ చేసింది. న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు సోమవారం వారం పంచానామా పూర్తి చేసి, అధికారుల సమక్షంలో షాపుల సీళ్ళను తొలగించి తిరిగి పాఠదారుడికి అప్పగించారు.దీనితో పాఠదారుడికి ఊరట లభించడమే కాక, న్యాయం పట్ల నమ్మకం మరోసారి నిలదొక్కుకున్న ఉదాహరణగా ఈ ఘటన నిలిచింది. పరస్పర వివాదాలు ఉన్నప్పటికీ చట్టం ముందు అందరూ సమానమని, న్యాయం ఎప్పుడూ నిరూపితమైన వాస్తవాల ఆధారంగానే పని చేస్తుందని ఇది స్పష్టం చేస్తోంది. దేవాదాయ శాఖ చేపట్టిన చట్టపరమైన చర్యలు పాఠదారుడు కోర్టు మార్గంలో సాధించిన న్యాయం రెండూ కలిసి వ్యవస్థ పారదర్శకతను సూచిస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు.



# కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర సుభిక్షమే : ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు



కాకినాడ

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ రావు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఘంటసాల గోవిందరాజులు, ఇతర భాజపా నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణరావును మర్యాదపూర్వకంగా కలిసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు మాట్లాడుతూ, కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీఏ పాలన సామాన్యుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలిపారు. జనసేన,బీజేపీ, తెలుగుదేశం కూటమి ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా సంక్షేమ పాలనను మరింత వేగవంతం చేస్తున్నదన్నారు. ముఖ్యంగా బీసీ వర్గాల అభివృద్ధి కోసమే ప్రత్యేకంగా పలు కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఘంటసాల గోవిందరాజులు మాట్లాడుతూ, కాకినాడ జిల్లాలోని 30 మండలాల్లో మోర్చా బలోపేతం కోసం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గ్రామస్థాయికి చేరుకుని బీసీ వర్గాల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, సతీష్, ఎల్. రమేష్, జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# పదో తరగతి విద్యార్థులకు పండగే..

## ఇకపై ఆదివారం, సెలవు రోజుల్లో కూడా మధ్యాహ్న భోజనం



అమరావతి : పదో తరగతి పిల్లల కోసం ఏపీ సర్కార్ 'వంద రోజుల ప్రణాళిక'తో దూసుకుపోతోంది. 100% ఫలితాల లక్ష్యంతో, సెలవుల్లో కూడా మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. ఆదివారాలు కూడా బడి తెరిచి, ప్రత్యేక తరగతులు, భోజనం అందిస్తూ పిల్లల్ని బడికి రప్పించే పనిలో పడ్డారు. పప్పు, కోడిగుడ్డు కూరతో మెనూ కూడా అదిరింది. పిల్లల హాజరు పెంచడంతో పాటుగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రత్యేక తరగతుల్ని కూడా నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తోంది. పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. అందుకే పదో తరగతి విద్యార్థుల కోసం సెలవు రోజుల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం కూడా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి అమలుకు సిద్ధమయ్యారు.. ఇకపై సెలవు దినాల్లో కూడా టెన్త్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగిస్తున్నారు.. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అందుకు తగిన విధంగా పది విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు.ఏపీ ప్రభుత్వం స్కూళ్లలో విద్యార్థుల హాజరును పెంచేందుకు, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక తరగతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ఆదివారం, సెలవు దినాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రెండు సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. తరగతులు పూర్తయ్యాక విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం పెట్టి ఇంటికి పంపుతున్నారు. ఈ ఆదివారం మధ్యాహ్న భోజనంలో పప్పు, కోడిగుడ్డు కూర వడ్డించారు.కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండగా.. మరికొన్నిచోట్ల తక్కువగా ఉంది. ప్రతి పది విద్యార్థి కచ్చితంగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని రోజులు బడికి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసి ఇంటికి వెళ్లిపోతారు. స్థానికంగా ఉండే విద్యార్థులు సాయంత్రం వరకు పాఠశాలలో ఉంటారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, పాఠశాలకు వచ్చిన విద్యార్థులందరికీ నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారు. ఈ మెనూను పక్కాగా అమలు చేస్తున్నారు. విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి, వారికి నాణ్యమైన విద్యను అందించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు.

# ఏపీలో 8 కొత్త నగరాలు.. ఈ ప్రాంతాల్లోనే.. దశ తిరిగింది!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీర ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఓడరేవుల సమీపంలో 8 కొత్త పారిశ్రామిక నగరాలను నిర్మించాలని నిర్ణయించింది. విశాఖ, కాకినాడ, మచిలీపట్నం వంటి పోర్టుల పరిధిలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక క్లస్టర్లతో ఈ నగరాలను నిర్మించనున్నారు. ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం రూ. రూ.10,522 కోట్లతో ప్రతిపాదనలను రూపొందించారు. సాగరమాల 2.0 నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ పారిశ్రామిక నగరాలతో అనేక మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏపీలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు, అనుబంధ పరిశ్రమలతో లక్షల మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం దీని సొంతం. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి.. ఉపాధి అవకాశాలు సృష్టించాలని ప్రణాళికలు రూపొందిస్తోంది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా ఉన్న పోర్టులకు మరిన్ని వసతులు కల్పిస్తోంది. కొత్త పోర్టులు కూడా నిర్మిస్తోంది. వీటితో పాటు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పోర్టుల నెంబడి 8 కొత్త పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వీటిని విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, రాంబిల్లి, మూలపేట, దుగరాజపట్నం, కృష్ణపట్నం పోర్టుల పరిధిలో అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది.ఇప్పటికే ఉన్న, కొత్తగా నిర్మించబోయే పోర్టుల అవసరాలకు అనుగుణంగా పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు (ఏపీఎంబీ) ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పోర్టుల నుంచి 100 కిలోమీటర్లల పరిధిని పోర్టు ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించింది. అందుకు అనుగుణంగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్‌ను మారిటైం బోర్డు ఇప్పటికే సిద్ధం చేసింది. ఆ పరిధిలో పరిశ్రమలకు అవసరమయ్యే గోదాములు, నివాస ప్రాంతాలు, కార్యాలయ స్థలం వంటి తదితర ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి అనుగుణంగా.. జోన్లుగా విభజించింది. ఈ జోన్ల ఆధారంగా భవిష్యత్తులో వచ్చే ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వనున్నారు. ఈ నగరాలను అభివృద్ధి చేయడం కోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో మారిటైం బోర్డు ప్రణాళికలు రూపొందించింది.పోర్టుల సమీపంలో జరిగే కార్యకలాపాలకు అనుగుణంగా ఆయా క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. క్లస్టర్ల అభివృద్ధితో పాటు పోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో ఉన్న గ్రామాలను కలుపుకుని నగరాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నగరాలకు కావాల్సిన మౌలికసదుపాయాల నిర్మాణానికి.. సాగరమాల 2.0 నిధులు ఉపయోగించుకునేలా ప్రణాళికలు తయారు చేస్తోంది.ఇప్పటికే ఉన్న విశాఖ పోర్టు సమీపంలో సముద్ర ఆధారిత వాణిజ్యాన్ని ప్రోత్సహించేలా క్లస్టర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇక మూలపేట పోర్టు సమీపంలో రసాయన పరిశ్రమలు, వాటికి అనుబంధ కార్యకలాపాలు నిర్వహించే యూనిట్ల క్లస్టర్, రాంబిల్లిలో నిర్మిస్తున్న పోర్టు సమీపంలో రక్షణరంగ పరిశ్రమల క్లస్టర్, కాకినాడ పోర్టు సమీపంలో పెట్రోలియం ఆయిల్, లూబ్రికెంట్స్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇక మచిలీపట్నంలో హెవీ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన క్లస్టర్‌తో పాటు రామాయపట్నం, కృష్ణపట్నం, దుగ్గరాజపట్నం వంటి పోర్టుల సమీపంలో.. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రంగాలకు చెందిన పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఆయా పోర్టుల సమీపంలో ఈ పారిశ్రామిక నగరాల కోసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే రూ.10,522.90 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. మచిలీపట్నం పోర్టులో విద్యుత్ సరఫరా పనులకు రూ.50 కోట్లు, నీటి సరఫరాకు రూ.50 కోట్లు.. పోర్టు పరిధిలో అభివృద్ధికి రూ.2,089.48 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అంతేకాకుండా కృష్ణపట్నం పోర్టు పరిధిలో అభివృద్ధి పనులకు రూ.1,376.62 కోట్లు, మూలపేట పోర్టు పరిధిలో రూ.6,742.80 కోట్లు, రామాయపట్నం పోర్టు పరిధిలో అభివృద్ధి పనులకు రూ.220 కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. సాగరమాల 2.0 కింద ఈ ప్రాజెక్టులు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ఆ మారుమూల రైల్వేస్టేషన్ రూపురేఖలు మారుతున్నాయ్.. కొత్త రైళ్లకు హాల్ట్




అమరావతి : అమృత్ భారత్ కింద ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే స్టేషన్ల అభివృద్ధి జోరుగా సాగుతోంది. మారుమూల ప్రాంతా ల్లోని స్టేషన్లను కూడా ఆధునీకరి స్తున్నారు. అరకులోయలో రూ.14 కోట్లతో జీప్లస్ టూ అంతస్తుల కొత్త స్టేషన్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. రిక్వెస్ట్ స్టేజీలో రూ.2.5 కోట్లతో శాశ్వత హాల్ట్ నిర్మాణం కూడా వచ్చే వేసవి నాటికి పూర్తవుతుందని అధికారులు ఆశిస్తున్నారు. అరకు ప్రాంతా నికి పర్యాటకులు ఎక్కువగా వస్తుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్‌లలో అభివృద్ధి పనులు చేపట్టారు. కొన్ని రైల్వే స్టేషన్‌లలో ఈ పనులు ముగింపు దశక చేరగా.. కొన్ని స్టేషన్‌లలో కొనసాగుతున్నాయి. రైల్వేశాఖ కొన్ని మారమూలన ఉన్న రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే నిధులు కేటాయించగా పనులు ఊపందుకున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో కూడా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేశారు. వీలైనంత త్వరగా ఈ రైల్వే స్టేషన్ పనుల్ని ముగించి అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.అరకులోయలో ఆధునిక సౌకర్యాలతో కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. కొత్త రైల్వే స్టేషన్ భవనం జీప్లస్ టూ అంతస్తులతో నిర్మిస్తున్నారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం రూ.14 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునిక వసతులతో కూడిన స్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నారు. ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేలా లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వంటివి కూడా నిర్మిస్తున్నారు. వాస్తవానికి ఈ అరకు లోయ రైల్వే స్టేషన్ పనులు ఈ ఏడాది డిసెంబరు నాటికే పూర్తి కావాల్సి ఉంది. అయితే, నిధులు విడుదల కావడంలో కొంచెం ఆలస్యం జరిగింది. అంతేకాకుండా, వాతావరణం కూడా అనుకూలించలేదు. ఈ కారణాల వల్ల పనులు పూర్తి కావడానికి కొంచెం సమయం పడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. వచ్చే వేసవి నాటికి ఈ కొత్త రైల్వే స్టేషన్ ప్రయాణికులకు అందుబా టులోకి వస్తుందని వారు ఆశిస్తున్నారు.అరకులోయలోని రిక్వెస్ట్ స్టేజీలో ప్రయాణికుల కోసం శాశ్వత రైల్వే హాల్ట్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. అరకు ఎంపీ డాక్టర్ తనుజారాణి ప్రత్యేకంగా కేంద్ర రైల్వే మంత్రిని కలిసి, రిక్వెస్ట్ స్టేజీలో శాశ్వత ప్రయాణికుల హాల్ట్ ఏర్పాటుకు కృషి చేశారు. ఆమె చొరవతో ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.2.5 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో అక్కడ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం రిక్వెస్ట్ స్టేజీలో జరుగుతున్న ఈ పనులు వచ్చే వేసవి కాలం నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. దీనివల్ల స్థానిక ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

# పరారీలో గోవా నైట్‌క్లబ్ యజమాని.. 25 మంది మృతిపై తొలి స్పందన.. ఏం చెప్పారంటే?



ఉత్తర గోవాలోని బిర్చ్ బై రోమియో లేన్ నైట్‌క్లబ్ అగ్ని ప్రమాదంలో 25 మంది దుర్మరణం చెందిన ఘటనపై క్లబ్ యజమాని సౌరభ్ లూత్రా మౌనం వీడాడు. ప్రస్తుతం పరారీలో ఉన్న లూత్రా.. ఈ విషాదంపై "తన మనసు తీవ్రంగా కలత చెందింది" అంటూ తన తొలి ప్రకటన విడుదల చేశాడు. ఇప్పటికే గోవా పోలీసులు లూత్రాపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసి, అతని సోదరుల కోసం గాలిస్తున్నారు. ఈ క్లబ్ యాజమాన్యం తమ సంతాపం ప్రకటిస్తూ.. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది.ఉత్తర గోవాలోని 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్‌లో సంభవించిన అగ్ని ప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోర దుర్ఘటనలో 25 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్లబ్ యజమాని సౌరభ్ లూత్రా ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అయితే ఆయనపై పోలీసులు ఇప్పటికే లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే క్లబ్ యాజమాన్యం (మేనేజ్‌మెంట్) ఈ విషాదంపై తొలిసారిగా ప్రకటన విడుదల చేసింది. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రాణ నష్టం జరగడంపై చాలా కలత చెందామని పేర్కొంది. ఈ భరించలేని దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి తమ అచంచలమైన మద్దతు ఉంటుందని ప్రకటనలో తెలిపింది. బాధిత కుటుంబాలకు "సాధ్యమయ్యే ప్రతి విధమైన సహాయం, మద్దతు, సహకారాన్ని" అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది.సౌరభ్ లూత్రా గత ఏడాది వరకు భారతదేశం అంతటా 50 రెస్టారెంట్లు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అయితే గోవాలో లూత్రా చట్టపరమైన వ్యవహారాలకు కూడా చాలా అరుదుగా హాజరు అవుతాడని.. తరచుగా తన ప్రతినిధులను పంపుతాడని సామాజిక కార్యకర్త తహిర్ నోరోన్హా ఆరోపించారు. క్లబ్‌లోని సిబ్బంది కూడా లూత్రా స్వభావం చాలా దురుసుగా ఉంటుందని తెలిపారు. కిచెన్ వర్కర్ ఒకరు మాట్లాడుతూ.. లూత్రా నెలకు ఒకసారి మాత్రమే క్లబ్‌ను సందర్శించే వారని, ఉద్యోగులతో అస్సలు మాట్లాడేవారు కాదని చెప్పారు.
ప్రమాద సమయంలో ఫ్లోర్‌పై 100 నుంచి 200 మంది
ఈ రోజు ఉదయం గోవా పోలీసులు క్లబ్‌కు సంబంధించిన మరో మేనేజర్ అయిన భరత్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇతను రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించేవాడు. అయితే అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో డ్యాన్స్ ఫ్లోర్‌లో 100 నుంచి 200 మంది వరకు ఉన్నట్లు అంచనా. కొందరు ప్రాణాలు కాపాడుకోవడానికి కిచెన్ ప్రాంతంలోకి పారిపోయి.. అక్కడే సిబ్బందితో పాటు చిక్కుకుపోయినట్లు దర్యాప్తులో తేలింది.పోలీసులు ప్రస్తుతం లూత్రా సోదరుల కోసం గాలిస్తున్నారు. లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయడంతో వారిని పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. భద్రతా నియమాలు, బాధ్యత విషయంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# ఏపీ విద్యార్థులకు ఉచితంగా నీట్, జేఈఈ కోచింగ్.. అక్కడే!




అమరావతి : పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించేలా ఉచిత కోచింగ్ ఇస్తోంది. ఈ మేరకు గురుకులాల్లో శిక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ ఉచిత శిక్షణ కోసం.. పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధార ంగా విద్యార్థులను ఎంపిక చేస్తోంది. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు సీనియర్ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ అకాడమీల అధ్యాపకులను కూడా పిలిపిస్తోంది. అయితే ప్రస్తుతం ఈ శిక్షణ ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన విద్యార్థులకు ఇస్తున్నారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు నీట్, జేఈఈ వంటి పరీక్షల్లో మంచి ర్యాంకులు రావాలని కోరుకుంటారు. ఆర్థిక సమస్యల కారణంగా విద్యార్థులకు కోచింగ్ ఇప్పించలేకపోతున్నారు. అలాంటి పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించేలా ఉచితంగా శిక్షణ ఇస్తోంది. అందులో భాగంగా గురుకుల పాఠశాలల్లో కోచింగ్ ఇవ్వడానికి ఈ అకాడమిక్ ఇయర్ నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన విద్యార్థులకు.. శ్రీ కృష్ణాపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నీట్, జేఈఈకి ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఇక అమ్మాయిలకు విజయనగరం జిల్లా చీపురుపల్లిలోని గురుకుల పాఠశాలలో శిక్షణ అందిస్తున్నారు. కాగా, పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. ఉచితంగా జేఈఈ, నీట్ పరీక్షల కోసం శిక్షణ ఇవ్వడంతో కోసం ముందుగా విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. అందులో పాసైన విద్యార్థులను ఎంపిక చేశారు. కాగా ఈ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి సీనియర్ ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించింది. వీరు.. విద్యార్థులకు అర్థం అయ్యేలా ఇంగ్లీష్, తెలుగులో పాఠాలు చెబుతు న్నారు. దీంతో పాటు ఇంజినీరింగ్, మెడిసిన్‌లకు వేర్వేరుగా ప్రత్యేక మెటీరియల్ రూపొందించి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే నారాయణ అకాడమీ మెటీరియల్ అందజేసిందని నిర్వాహకులు తెలిపారు. ఇన్ఫినిటీ అకాడమీ భాగస్వామ్యంతో కోర్సును నిర్వహిస్తున్నామని శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు చెప్పారు. ప్రభుత్వ సీనియర్ ఉపాధ్యాయులతో పాటు నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థల నుంచి అధ్యాపకులను పిలిపించి శిక్షణ ఇప్పిస్తున్నామని వెల్లడించారు. ఫస్ట్ ఫేజ్ జేఈఈ మెయిన్ పరీక్షలు జనవరి 21 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఇప్పటికే కోర్సు పూర్తి చేసి రివిజన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుకులాల్లో నిర్వహిస్తున్న ఈ కోచింగ్ సెంటర్లలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నుంచి 24 మంది, విజయనగరం జిల్లా నుంచి 36 మంది, విశాఖపట్నం నుంచి 14 మంది శిక్షణ తీసుకుంటున్నారు. ఇక నీట్ కోర్సులో 14 మంది, జేఈఈలో 60 మంది శిక్షణ పొందుతున్నారు. ఇక్కడ శిక్షణ తీసుకునే విద్యార్థులను ఉదయం 5 గంటలకు నిద్రలేచి.. 5.30 గంటల నుంచి ఆసనాలు, ధ్యానం, వ్యాయామం వంటివి చేస్తున్నారు. కాగా, ఉదయం 6 నుంచి 8 వరకు విద్యార్థులకు స్టడీ అవర్స్ ఉంటాయి. మధ్యలో తరగతులు.. ఆ తర్వాత సాయంత్రం 6 నుంచి 7వరకు, రాత్రి 9 నుంచి 10 వరకు రివిజన్ ఉంటుంది.

# కాచిగూడ పేరు వెనుక ఇంట్రెస్టింగ్ స్టోరీ.. ఆ కులస్తుల కారణంగానే ఇలా..




హైదరాబాద్: హైదరాబాద్‌లోని ప్రముఖ కాచిగూడ రైల్వే స్టేషన్ పేరు వెనుక ఆసక్తికర చరిత్ర ఉంది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దండయాత్ర సమయంలో ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన కాచి సామాజిక వర్గం సైనికులుగా ఇక్కడ స్థిరపడ్డారు. 1916లో రైల్వే స్టేషన్ నిర్మాణం సమయంలో వారి సేవలకు సంతృప్తి చెందిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, వారికి మూసీ తీరప్రాంత భూములను ఇనాంగా ఇచ్చి, వారి పేరు మీదుగా ఆ ప్రాంతానికి 'కాచిగూడ' అని పేరు పెట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నగరంలోని ప్రతిష్టాత్మక ప్రదేశాలు, ప్రాంతాల వెనుక ఆసక్తికరమైన చారిత్రక నేపథ్యం దాగి ఉంది. ముఖ్యంగా.. నగరంలో అత్యంత రద్దీగా ఉండే వాణిజ్య, రవాణా కేంద్రాలలో ఒకటైన కాచిగూడ రైల్వే స్టేషన్ భవనం కేవలం నిర్మాణ అద్భుతమే కాదు.. దాని పేరు వెనుక ఒక సామాజిక వర్గం చరిత్ర ముడిపడి ఉంది.

**కాచిగూడ నామకరణ చరిత్ర..**

కాచిగూడ అనే పేరు 'కాచి' అనే సామాజిక వర్గం పేరు నుంచి ఉద్భవించింది. శతాబ్దాల క్రితం, ఉత్తర భారతదేశంలోని బుందేల్‌ఖండ్ ప్రాంతానికి చెందిన కాచి కులస్థులు మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు గోల్కొండ కోటపై దండయాత్రకు వచ్చినప్పుడు అతని సైన్యంలో సైనికులుగా పాల్గొన్నారు. దండయాత్రలో విజయం సాధించిన తర్వాత.. ఈ కాచి కుటుంబాలలో కొంతమంది నగరంలోనే కార్వాన్ రాంసింగ్‌పుర ప్రాంతంలో స్థిరపడ్డారు. 1916వ సంవత్సరంలో ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అక్కడ రైల్వే స్టేషన్ భవన నిర్మాణం చేపట్టారు. ఆ సమయంలో సుమారు 300 కాచి కుటుంబాలు ఈ నిర్మాణ పనుల్లో పాలుపంచుకున్నాయి. వారి పనితీరుకు, సేవలకు సంతృప్తి చెందిన నిజాం, మూసీ నది తీరప్రాంత భూములను వారికి ఇనాంగా ఇచ్చి.. ఆ ప్రాంతానికి వారి సామాజిక వర్గం పేరిట 'కాచిగూడ' అని పేరు పెట్టినట్లు సమాచారం. తదనంతర కాలంలో ఈ కాచి కుటుంబాలు కూరగాయలు, పండ్లు, ధాన్యాలను పండించి చార్మినార్ ప్రాంతంలో విక్రయించేవారని చారిత్రక కథనాలు చెబుతున్నాయి. కాచిగూడ లాగే హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల పేర్ల వెనుక కూడా చారిత్రక వ్యక్తుల పేర్లు, ఘట్టాలు ఉన్నాయి. హైదరాబాద్ నగరం పేరు నగర స్థాపకుడు అయిన మహ్మద్ కులీ కుతుబ్ షా ప్రియమైన భార్య భాగమతికి ఇచ్చిన బిరుదు 'హైదర్ మహల్' పేరు మీద వచ్చినట్లు ప్రసిద్ధి. కాలక్రమేణా ఇది హైదరాబాద్‌గా స్థిరపడింది. ఈ విధంగా హైదరాబాద్ నగరంలోని ప్రాంతాల పేర్లు కేవలం భౌగోళిక గుర్తింపు మాత్రమే కాక.. ఆయా ప్రాంతాల చరిత్ర, సంస్కృతి.. పాలనా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తాయి.

# సంచలన నిర్ణయం తీసుకున్న రేవంత్ సర్కార్..

## హైదరాబాద్‌లోని ఆ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు..





హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా హైదరాబాద్‌లోని కీలక రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు, యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. అలాగే.. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల పేర్లతోనూ జంక్షన్లకు పేర్లు పెడతారు. ఈ సందర్భంగా చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్‌పై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ' నేపథ్యంలో మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ ప్రముఖులు, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా.. హైదరాబాద్‌లోని కీలకమైన రహదారులకు ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌ను ప్రపంచంతో అనుసంధానించే క్రమంలో... వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారి కృషిని గౌరవించడంతో పాటు.. నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫ్యూచర్ సిటీ లోని ప్రధాన రహదారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దార్శనికుడు రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు నివాళిగా నిలుస్తుంది. అమెరికా దేశానికి చెందిన ప్రము ఖులను గౌరవించే విధంగా.. యూఎస్ కాన్సులేట్ వెళ్లే రహదారికి 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. నగరంలో సాంకేతిక రంగానికి ఉన్న ప్రాధాన్యతను చాటి చెప్పేలా మరికొన్ని కీలక ప్రాంతాలకు ప్రముఖ టెక్నాలజీ సంస్థల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ , విప్రో జంక్షన్ల పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. ఈ పేర్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖకు , అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలో లేఖ రాయనుంది. గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి రానున్న అతిథులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి అంశంలోనూ తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా ప్రణాళికలు రచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చారిత్రక చిహ్నాలైన చార్మినార్ , కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి.. రాష్ట్ర గొప్ప సంస్కృతిని అతిథులకు చూపించనున్నారు. సచివాలయం వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రం సాధించిన అభివృద్ధి తీరు, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా ప్రదర్శించ నున్నారు. 'రైజింగ్ తెలంగాణ – 2047' లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు ఉండనున్నాయి

# బాబోయ్ చంపేస్తున్న చలి..

## ఈ జిల్లాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు, జాగ్రత్తలు తీసుకోండి




హైదరాబాద్: తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది. డిసెంబర్ 16 వరకు రాష్ట్రవ్యా ప్తంగా తీవ్రమైన చలిగాలులు వీస్తాయని, ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఉదయం వేళల్లో 6–9 డిగ్రీల సెల్సియస్ వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని.. ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ అయ్యాయి. తెలంగాణలో చలి పులి పంజా విసురుతోంది. డిసెంబర్ 16 వరకు రాష్ట్రంలో తీవ్ర చలి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాత్రి, ఉదయం ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతాయని అన్నారు. దీని ప్రభావం రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరో వారంరోజులపాటు అంటే డిసెంబర్ 16 వరకు రాష్ట్రంలో పవర్ఫుల్ కోల్డ్ వేవ్స్ ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 6 నుండి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందన్నారు. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్‌కు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా. ప్రత్యేకించి డిసెంబర్ 10, 11, 12, 13 తేదీల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఉత్తర తెలంగాణతో పాటు కొన్ని దక్షిణ తెలంగాణ జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని చెప్పారు. ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 9నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా. కాబట్టి, హైదరాబాద్ వాసులు కూడా చలిగాలుల ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి పట్ల అదనపు శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు. చలి తీవ్రత పెరిగే క్రమంలో ఉదయం వేళల్లో, రాత్రి సమయాల్లో వెచ్చని దుస్తులు ధరించడం, అవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండటం శ్రేయస్కరమని చెబుతున్నారు. పొగమంచు, చలి కారణంగా వాహనదారులు కూడా రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హెచ్చరించారు.

# రైతులకు మంత్రి తుమ్మల గుడ్‌న్యూస్.. ప్రతి నెలా 2 లక్షలకు తగ్గకుండా..!



హైదరాబాద్: గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల పెట్టుబడి సహాయం అందించిందని చెప్పారు. యూరియా సరఫరా విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని.. తెలంగాణ రైతులు ఆయిల్ పామ్, వరి ఉత్పత్తిలో దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆరోపించారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికే ఆపసోపాలు పడి, వాయిదాల పద్ధతిలో అమలు చేసి చివరి సంవత్సరంలో సగం మందికి కూడా చేయలేక చేతులెత్తేసి ఒదని విమర్శించారు. గత పాలనలో రైతులు పూర్తిగా నమ్మకాన్ని కోల్పోయారని, ఉప ఎన్నికల్లో పట్టణ ప్రజల్లో కూడా ఆ పార్టీకి వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ.. కాంగ్రె స్ బలపరిచిన అభ్యర్థులను ఓడించాలనే ప్రకటనలు చూస్తుంటే వారు ఇప్పటికీ భ్రమల నుంచి బయటకు రాలేదని తుమ్మల నాగేశ్వర రావు వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాలలో లక్ష కోట్లకుపైగా నిధులను రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. ముఖ్యంగా.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడిన కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని రైతులకు అందించడం తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడకుండా రైతుల అవసరాలు తీర్చడానికి నిరంతరం కృషి చేసిందని ఇందులో భాగంగా ముఖ్యమంత్రి స్వయంగా కేంద్ర మంత్రులను కలవడం, తాను కూడా కేంద్రంతో భేటీలు జరపడం, అధికారులు కేంద్ర ఎరువుల శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపడం వంటి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఈ ప్రయత్నాల ఫలితంగానే కేంద్రం సానుకూలంగా స్పందించి.. ఈ నెలలో అదనంగా యూరియా సరఫరా చేసిందని ఆయన తెలిపారు. యూరియా సరఫరా విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్తలను మంత్రి వివరించారు. రానున్న రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని.. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో ప్రతి నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గకుండా యూరియా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. రబీ సీజన్‌కు వాస్తవ ప్రణాళిక 10.40 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని, ఖరీఫ్‌లో మాదిరిగా రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రబీ సీజన్ మొదటి 3 నెలల్లో 6 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గకుండా యూరియాను సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతుల సంక్షేమం కోసం ఆలోచిస్తూ అందుకు అనుగుణంగా కేంద్రంతో, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తుందని ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతుతో తెలంగాణ రైతులు ఆయిల్ పామ్ సాగులో దేశానికే ఆదర్శంగా నిలవగా వరి ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణను నిలబెట్టారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు.

# హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్తు తీగలు.. ముందుగా ఈ ఏరియా పరిధిలోనే..!



హైదరాబాద్: హైదరాబాద్‌లో కరెంటు తీగలను భూగర్భంలోకి మార్చడానికి డిస్కం భారీ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రమాదాలు, అంతరాయాలు తగ్గించడమే లక్ష్యం. మెట్రో జోన్‌లో మొదటగా ఈ పనులు చేపడతారు. మొత్తం ప్రాజెక్టుకు రూ. 14,725 కోట్లు అవసరమని అంచనా. నిధుల సమీకరణపై అధికారులు దృష్టి సారించారు. ఇరుకు ప్రాంతాల్లో ఏబీ కేబుల్స్ కూడా వేయనున్నారు. హైదరాబాద్ మహానగరంలో విద్యుత్తు సరఫరా వ్యవస్థను ఆధునీకరించేందుకు, ముఖ్యంగా ప్రమాదాలను తగ్గించి, సరఫరాలో అంతరాయాలను నివారించేందుకు డిస్కం భూగర్భ విద్యుత్తు తీగలు లేదా ఏబీ కేబుల్స్ వేసేందుకు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. అయితే జీతాలు, నిర్వహణ ఖర్చులతో ఇబ్బంది పడుతున్న డిస్కంకు నిధుల సమీకరణ పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో, అంతర్గత నిధులు లేదా రుణాల ద్వారా ఈ ప్రాజెక్టును చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. ప్రాథమికంగా మెట్రో జోన్ పరిధిలో భూగర్భ తీగలు వేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధ్యం కాని ఇరుకు ప్రాంతాల్లో ఇళ్లకు సమీపంలో ఏబీ కేబుల్స్ వేస్తారు. ఈ తొలి దశ ప్రాజెక్టు కోసం రూ. 4051 కోట్లతో రూపొందించిన డీపీఆర్‌కు ప్రభుత్వం పరిపాలనాపరమైన అనుమతి ఇచ్చింది. దీర్ఘకాలిక లక్ష్యంగా మెట్రో జోన్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జోన్లలో కూడా భూగర్భ విద్యుత్తు తీగలు వేయడానికి మొత్తం రూ. 14,725 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇంత పెద్ద మొత్తం ఒకేసారి ఖర్చు చేయడం భారం కాబట్టి.. ప్రభుత్వం తొలుత మెట్రో జోన్ వరకు అనుమతి ఇచ్చింది. ఈ ప్రాంతంలో ప్రాజెక్ట్ అమలు ద్వారా పొందిన అనుభవాల ఆధారంగా.. మిగతా రెండు జోన్ల పరిధిలోని ఆరు సర్కిళ్లకు ఈ విస్తరణ ప్రణాళికను అమలు చేసే అవకాశం ఉంది. డీపీఆర్ ప్రకారం.. అత్యధిక వ్యయం 11 కేవీ తీగలను భూగర్భంలోకి మార్చడానికి అవసరం. మొత్తం 2395 కి.మీ. 11కేవీ తీగలను మార్చడానికి రూ. 1430 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. 11 కేవీ, ఎల్‌టీ తీగలు కలిపి ఉన్న 1407 కి.మీ. మార్చడానికి రూ. 857 కోట్లు అవసరం కాగా.. 6251 కి.మీ. వరకు ఉన్న ఇళ్లకు సమీపంలోని ఎల్‌టీ తీగలను తొలగించి ఏబీ కేబుల్స్ వేయడానికి రూ. 563 కోట్లు ఖర్చవుతుంది. గతంలో నిధుల లేమి కారణంగా ఈ ఏబీ కేబుల్స్ పనులు పూర్తి కాలేదు, వాటిని ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌లో చేర్చారు. మిగతా అంచనా వ్యయాల విషయానికి వస్తే.. ప్రధాన రహదారులపై ఉన్న 825 కి.మీ. ఎల్‌టీ ఓవర్‌హెడ్ లైన్లను భూగర్భంలోకి మార్చేందుకు రూ. 149 కోట్లు, 180 కి.మీ. 33 కేవీ తీగలను మార్చడానికి రూ. 110 కోట్లు అవసరం. రింగ్‌మెయిన్ యూనిట్ల వరకు ఉన్న మొత్తం 14,051 కి.మీ. తీగలకు రూ. 823 కోట్లు అవుతుందని డీపీఆర్‌లో పొందుపరిచారు.

# Bengaluru Metro in 2025: How Namma Metro Grew to 96 km and Set Up a Big Leap to 175 km by 2027



Bengaluru's metro network has spent 2025 in one of its busiest phases of growth. New tracks have opened, long-pending projects have edged forward and the city has inched closer to a system that can carry people quickly across key job clusters. The network now covers about ninety six kilometres and BMRCL aims to stretch this length to one hundred and seventy five kilometres by 2027 and two hundred and twenty five kilometres by 2030. The broader plan includes more trains, shorter gaps between services and better links to the airport and outer suburbs.The year also brought new pressures and closer oversight. The government set up a high level group to track progress on the airport-bound Blue Line and to ensure that work along Outer Ring Road does not slip behind schedule. Ridership crossed the one million mark on peak days and operational profits improved after more than twenty three crore journeys in the previous financial year. The Yellow Line to Electronic City moved from years of slow work to carrying large commuter volumes from August onwards.As the year ends, Namma Metro runs about ninety six kilometres of track across three principal corridors and eighty three stations. The Purple Line links Challaghatta and Whitefield through the city's central spine and remains the busiest route. The Green Line continues to serve northern industrial zones and southern neighbourhoods such as Basavanagudi and Jayanagar.The biggest change in 2025 arrived with the Yellow Line between Rashtreeya Vidyalaya Road and Delta Electronics Bommasandra. This corridor covers around nineteen kilometres and serves sixteen elevated stations, including key links at Jayadeva Hospital and Central Silk Board. The route has opened up much needed access to Electronic City and the busy industrial belt that surrounds it.Passenger numbers rose sharply once the line began full operations. On 11 August the metro crossed one million journeys in a single day for the first time. Even after the first rush settled, over one million trips were recorded again on 7 October. These figures reflect both the appeal of the new Yellow Line and the steady popularity of the Purple and Green corridors.The Yellow Line began with very few trains and long gaps between services. Early operations relied on three trainsets, creating waits of more than twenty minutes from end to end. Commuters from Electronic City welcomed the link but demanded more frequent services, especially during the morning and evening peaks. A fifth train entered testing in the autumn, which trimmed headways to about fifteen minutes. A sixth trainset reached the Hebbagodi depot in early December, with more expected through early 2026. These additions should help the line settle towards a frequency of five to six minutes in the coming months.Passenger feedback also prompted changes at stations. BMRCL added rows of metal benches at several stops after users complained of long waits without seating. Service timings were adjusted after a protest at RV Road in November, with earlier first trains on Mondays to help workers and weekend travellers catch timely connections.Work on the Pink Line, the central north to south corridor, has continued through the year. This twenty one kilometre route will run from Kalena Agrahara to Nagawara with a majority of stations underground. It is set to become one of the most important spines of the network when complete.The first prototype trainset is now expected to be presented on 11 December following a brief delay. These trains will support initial trial runs on the elevated southern stretch. The line will open in two parts, with the first section from Kalena Agrahara to Tavarekere targeted for the middle of 2026 and the longer underground section between Dairy Circle and Nagawara planned for the end of 2026. Full operations are therefore likely only in the second half of 2026. The corridor promises shorter travel times between Bannerghatta Road, central Bengaluru, Nagawara and the Manyata Tech Park zone.The Blue Line, which forms Phase Two A and Two B, has been one of the most closely watched projects of the year. This route will connect Central Silk Board with Kempegowda International Airport and provide a high capacity line along Outer Ring Road. Civil work between Silk Board and KR Pura is about eighty five per cent complete and the airport stretch is more than halfway finished.The state government moved to create a high level monitoring group in December to keep the project on track. Current projections suggest that the Silk Board to KR Pura section could open in December 2026 and the remaining stretch to the airport in 2027. The corridor will serve over five hundred companies and more than one million technology workers in the ORR belt, an area that often suffers gridlock throughout the day.The next expansion wave under Phase Three has begun to take shape. The Union Cabinet cleared two new corridors of about forty four kilometres in 2024, and a separate Hebbal to Sarjapur corridor under Phase Three A is also moving through approval processes. Some stretches have already seen ceremonial starts. The timelines have shifted from earlier hopes of 2029 and now extend towards 2031. The corporation is seeking to revise costs on the Hebbal to Sarjapur line as it works towards central clearances in the coming months.BMRCL aims to extend the network to one hundred and seventy five kilometres by 2027 and about two hundred and twenty five kilometres by 2030. Meeting these targets requires the full Pink Line by late 2026 and the Blue Line's airport link by 2027. Once these expansions are complete, the metro will offer more reliable headways of four to six minutes across major stations, easing pressure on buses and private vehicles.The metro's role in supporting everyday travel is already evident. The full Purple Line has cut travel times between Whitefield and Challaghatta and encouraged more predictable journeys. The Yellow Line has given Electronic City workers a reliable alternative to Hosur Road, even if frequencies remain a work in progress. Some busy roads such as the Bannerghatta Road stretch near Dairy Circle have started to breathe again as construction sites clear out, although motorists say that surface repairs and junction redesigns need more attention.The metro also supports special medical transfers. Previously reported instances of donor hearts being moved between hospitals using metro trains in under twenty minutes show how reliable timetables and uninterrupted tracks can aid emergency services.Buses will continue to complement the metro. BMTC has launched a new air conditioned service along NICE Road between Madavara and Electronic City, offering long non stop runs that suit commuters who prefer fewer changes across the city.The year has seen visible progress, but several risks remain. Land acquisition challenges and design changes continue to pose problems. Rolling stock shortages have delayed frequency improvements on both the Yellow and Pink Lines. Phase Two costs have risen sharply over the years, and disciplined execution will be crucial to contain future overruns.Space constraints along Outer Ring Road and the competition between flyovers, viaducts and road projects also create integration challenges. Authorities have announced more flexible compensation packages for landowners but these policies will be tested as larger parcels are required for depots and stations.By the end of 2025, Namma Metro stands at an important midpoint. The Yellow Line has finally started carrying large crowds, the first Pink Line trainset is close to its debut and the Blue Line has attracted top level supervision. If BMRCL manages to maintain pace through 2026 and 2027, Bengaluru could soon have a metro system that shapes travel choices for millions and becomes the central pillar of mobility in India's technology capital.

# IndiGo Gradually Returns to Normal as Government Monitors Recovery

IndiGo is restoring operations after major disruption, with the government closely watching every step. The airline plans over 1,650 flights, compared with 1,500 on the previous day, and reported 137 of 138 destinations active. On-time performance has risen to 75 per cent, a sharp jump from 30 per cent a day earlier.The Ministry of Civil Aviation has pushed IndiGo to speed up refunds, improve schedules and clear baggage backlogs. Officials said air travel across India is stabilising fast, as other carriers are running at full capacity with normal schedules. IndiGo is also waiving fees on cancellations and rescheduling for tickets booked up to 15 December.To protect passengers' money, the Ministry of Civil Aviation ordered IndiGo to complete all pending refunds for cancelled or heavily delayed flights by 8 pm on the same day. IndiGo has processed Rs 610 crore in refunds so far. Airlines have also been told that trips changed due to these disruptions must not attract any extra rescheduling charges.Officials said the aviation network is moving towards full normal operations, but strict supervision continues. A 24x7 control room at the Ministry of Civil Aviation tracks IndiGo operations, airport conditions and passenger support. Teams on the ground are monitoring crew plans and service standards so that all directions are followed and travellers are treated properly.

IndiGo said services are improving each day, with more flights added back to the schedule. The airline reported that 137 of its 138 destinations are now connected again. It also said the rate of luggage tracing and refund processing is increasing. IndiGo stated, "We are working round the clock to resume normal service. Please bear with us," in its latest update.

IndiGo fare caps, baggage delivery and key figures

Following many cancellations and a brief spike in fares, the Ministry of Civil Aviation stepped in with immediate fare caps on affected routes. Officials said this move has brought prices back to reasonable levels. All airlines have been asked to follow the revised fare limits strictly, and regulators are watching for any overcharging.For baggage, IndiGo has been told to locate and return all bags separated from passengers within 48 hours. The airline must keep passengers informed until delivery. Officials said IndiGo had already delivered 3,000 pieces of baggage across India by the previous day. Dedicated support teams are helping travellers fix refund issues and manage new bookings.

# Actor Dileep Walks Free of All Charges In 2017 Actress Sexual Assault Case; 6 Guilty To Be Sentenced On Dec 12




Bringing an eight-year legal battle to a dramatic close, the Principal District and Sessions Court in Ernakulam on Monday (December 8) acquitted Malayalam actor Dileep in the 2017 actress abduction and sexual assault case. The verdict was pronounced in open court by Judge Smt. Honey M. Varghese, marking the culmination of one of Kerala's most high-profile and closely watched trials.While Dileep - listed as the eighth accused - walked free of all charges, the court convicted the first six accused, including prime accused Sunil N.S., popularly known as Pulsar Suni. The court held them guilty of offences ranging from criminal conspiracy and abduction to gang rape. They were convicted under IPC Sections 120B, 340, 354, 366, 354B, and 376D, among others. The sentencing for the convicted group has been scheduled for December 12, Live Law reported.The February 17, 2017 incident - involving the abduction and sexual assault of a leading actress in a moving vehicle on the outskirts of Kochi - triggered massive public outrage and rewired power dynamics within the Malayalam film industry. Video footage of the assault, allegedly recorded by the attackers, formed a crucial part of the prosecution's narrative.Pulsar Suni was named the primary perpetrator, while Dileep was accused of masterminding the conspiracy. Over the years, the case expanded to include 15 accused. Some were later discharged, some turned approvers, and two individuals were added through supplementary chargesheets as the investigation deepened.

**Journey Through Courts**


The trial, one of the longest of its kind in Kerala, moved through several complex legal chapters. Dileep, who spent around 80 days in custody before securing bail from the High Court, repeatedly challenged the police probe. His 2018 petition seeking a CBI investigation was dismissed, with the High Court ruling that an accused person cannot demand a change of investigating agency. A subsequent appeal met the same fate.The Supreme Court also intervened at crucial moments. In 2019, while denying Dileep's request for a copy of the memory card containing assault visuals, the apex court directed that the trial be completed "preferably within six months." But as delays persisted, the Court granted extensions, finally allowing time until March 31, 2024.Meanwhile, Pulsar Suni remained in custody for over seven years before the Supreme Court granted him bail in 2024, citing prolonged trial timelines.This year, the Kerala High Court sought a status update from the Sessions Court after a journalist's petition flagged delays. With examination of witnesses completed, multiple litigations settled, and arguments wrapped up, the Sessions Court eventually reserved its judgment - delivered today.

# 60 Yrs Jail For Indian Doctor? Here's Why



As we had been extensively reporting, the number of anti-social activities involving the Indian community in the United States has been on a constant rise. Now here's the case of a pathetic Indian doctor who faces elongated jail sentence for his inhumane actions.A Michigan court has handed a harsh sentence to Oumair Aejaz, a former physician, after finding him guilty of secretly recording women and children over several years. He has been sentenced to a minimum of 35 years and a maximum of 60 years in prison for multiple counts of sexual misconduct, shocking both the local community and the medical fraternity.The case surfaced when Aejaz's wife approached police after discovering hidden recordings inside their home. This led to a detailed investigation, during which authorities uncovered concealed cameras placed not only in his residence but also in locations such as hospitals, changing rooms and other private spaces.Digital forensic experts later recovered thousands of disturbing videos from laptops, mobile phones and external hard drives seized from him.During the sentencing hearing, several victims delivered emotional statements, describing the deep mental and emotional trauma caused by his actions.One of the victims publicly confronted Aejaz in court, highlighting the lifelong damage inflicted on those who trusted him. The judge strongly condemned his behavior, calling the crimes unimaginable and a complete betrayal of trust, especially given his position as a doctor.The court observed that no punishment could truly undo the harm caused, but stressed that the lengthy sentence was necessary to ensure justice and protect society.

# Much Needed: Birthright Act Coming To SC!



The Supreme Court of United States is said to finally hear the case pertaining to the recent abolishment of the birthright citizenship that was passed by the Donald Trump government.The issue of birthright citizenship in the United States has once again come into focus, with the Supreme Court agreeing to hear arguments linked to former President Donald Trump's views on the matter.Birthright citizenship is guaranteed under the Fourteenth Amendment, which grants automatic citizenship to anyone born on American soil, regardless of their parents' immigration status. This principle has been a cornerstone of the US Constitution for over a century.During his presidency, Donald Trump repeatedly stated that birthright citizenship was being misused and expressed his intention to change or restrict the policy.He argued that the amendment was not meant to apply in its current form and claimed that executive action could be taken to reinterpret it. These comments sparked widespread legal and political debate, with many constitutional experts asserting that altering birthright citizenship would require a constitutional amendment rather than a presidential order.The Supreme Court's decision to hear the matter has raised fresh interest and concern, especially among immigrant communities and civil rights groups. Supporters of birthright citizenship see it as a fundamental constitutional right, while critics believe it encourages illegal immigration.The upcoming hearing is expected to examine the legal boundaries of executive power and the original intent of the Constitution. The final ruling could have major implications for immigration policy and constitutional law in the United States.

# Officials Should Work Towards Achieving 'Swarna Andhra Vision'... District Collector Vinod Kumar


ROYAL JOURNALISM (Bapatla) December 08: District Collector Dr. V. Vinod Kumar has directed officials to work with



commitment towards realizing the Swarna Andhra Vision. The Collector conducted a review meeting with district, divisional and mandal-level officials on Monday from the Collectorate, examining the implementation of various government welfare and development programmes.The Collector instructed officials to expedite MGNREGA works and ensure timely employment for labourers. He said that construction of 10 Panchayat office buildings, sanctioned by the government at a cost of ?32 lakh each, should begin immediately. He also directed officials to complete the construction of Gokulam sheds without delay.Dr. Vinod Kumar emphasized the need to take prompt action for the rejuvenation of soak pits, drainage canals, and silted village tanks, ensuring proper utilisation and water conservation. Measures must be taken to harvest and store rainwater effectively, he added.Referring to agriculture, the Collector noted that urea consumption has increased this year compared to the last three years. He instructed officials to submit online reports on urea procurement and sales, and to inspect fields to assess the problems caused by excessive urea usage and submit detailed reports.The Collector said that the government considers paddy procurement a highly significant process. He instructed officials to take steps to achieve the target of one lakh metric tonnes of paddy procurement by the end of December. Task Force teams must conduct intensive inspections, and special attention should be paid to the condition of gunny bags during mill inspections, he added.RDOs must oversee paddy procurement centres and personally inspect rice mills, the Collector said. He informed that 1,000 tarpaulin sheets have been supplied to RSKs and advised farmers to use them without hesitation. Moisture meters are available at Rythu Seva Kendras, and adequate gunny bag stocks have been arranged. Farmers bringing their own gunny bags will receive reimbursement from the government, he clarified. Officials were instructed to create awareness among farmers and ensure they clearly understand these guidelines.Those who attended the meeting include Joint Collector Bhavana Vishishta, RDOs Gloria, Chandrasekhar and Ramalakshmi, Agriculture Department DD Annapurna, DWAMA PD Vijayalakshmi, Housing Department PD Venkateswara Rao, MARKFED GM Arunasri, District Coordinator for Village/Ward Secretariats Yashwanth, EDAM Kumar Rajan, Tahsildars and other officials.

# MLA Vegesna Narendra Varma Ensures Swift Redressal of Public Issues at CVAP (P-4) Public Darbar in Bapatla

Royal journalism (Bapatla) December 08: Bapatla MLA Vegesna Narendra Varma Raju held a Public Darbar Grievance Programme on Monday at the Constituency Vision Action Plan (CVAP) – P-4 Unit Office, located within the Bapatla Municipal Office premises. The event witnessed a strong turnout of citizens seeking solutions to various civic and personal issues.During the programme, the MLA personally interacted with the people who had come forward with petitions, complaints, and appeals. He listened attentively to each grievance and ensured that the details were recorded accurately by the staff present. Immediately after receiving each petition, he contacted the respective departmental officials over phone and instructed them to resolve the issues without delay.Speaking on the occasion, MLA Narendra Varma emphasized that the primary objective of the CVAP unit is to provide a transparent, accessible and accountable platform for the public to voice their concerns. He said that resolving citizens' issues in a timely and effective manner remains the top priority of the constituency administration.The MLA directed officials from various departments—including municipal administration, public health, engineering, electricity, housing, and revenue—to respond promptly to the grievances forwarded to them. He warned that any negligence or delays in addressing public problems would be viewed seriously.Petitions received at the darbar included issues relating to drinking water supply,




drainage maintenance, sanitation, housing allotments, pension approvals, streetlight repairs, land-related grievances, and civic infrastructure gaps. The MLA assured the complainants that all the issues would be monitored until final resolution and that necessary follow-up reviews would be conducted.He reiterated that regular public grievance programmes will continue in the coming weeks across different locations of the constituency to ensure that the administration remains close and accessible to the people.Local leaders, municipal officials, staff of the CVAP unit, volunteers and a large number of residents participated in the programme.

# Smriti Mandhana Confirms Wedding Called Off



Indian women's cricket star Smriti Mandhana has officially confirmed that her wedding with music composer Palash Muchhal has been called off. After many weeks of rumours and public discussions, Smriti decided to speak openly to clear the confusion and share the truth with her fans.The wedding was earlier planned for November 2025, and several pre-wedding celebrations had already taken place. Photos and videos from these events had gone viral on social media. However, the ceremony was suddenly postponed after Smriti's father suffered a medical emergency. Soon after, reports also came out that Palash was admitted to the hospital due to stress-related health issues. At that time, both families said the wedding was only delayed. This gave fans hope that everything would soon return to normal.But over the following weeks, many people noticed changes. Smriti removed wedding-related posts from her social media. She was also seen in public without her engagement ring. These signs increased speculation that something deeper was wrong. Finally, Smriti broke her silence with a clear message. She said it was important for her to speak out and confirm that the wedding has been officially called off.In her statement, Smriti explained that she is a very private person but felt the need to clarify the situation because of the growing rumours. She asked everyone to respect the privacy of both families during this emotional time.Smriti also strongly shifted the focus back to her cricket career. She said playing for India has always been her biggest purpose. Representing the country, winning matches, and lifting trophies remain her top priorities. She made it clear that her dedication to Indian cricket has not changed and never will.This announcement comes at an important stage in her career, as she is preparing for major international matches and the upcoming Women's Premier League season.







# మ్యాచ్ విన్నర్‌పై వేటు.. సౌతాఫ్రికాతో తొలి టీ20 ఆడే భారత తుది జట్టు ఇదే!




సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్.. మరో ఆసక్తికర సిరీస్‌కు సిద్దమైంది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కటక్ వేదికగా మంగళవారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్‌తో పాటు సౌతాఫ్రికా అమీతుమీ తేల్చుకోనున్నాయి.అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అదే దూకుడు కనబర్చాలని భావిస్తుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కు దిమ్మతిరిగే షాకివ్వాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది. దాంతో ఈ తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.గాయాలతో భారత జట్టుకు దూరమైన టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చారు. కటక్ టీ20తో మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ ఇద్దరి రాకతో టీమిండియా బలం పెరగ్గా.. టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.మెడ నొప్పితో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌తో పాటు టీ20 సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. దేశవాళీ క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో ఆడనుండగా.. హైదరాబాద్ స్టార్ తిలక్ వర్మ నాలుగో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. గత కొంత కాలంగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు ఈ సిరీస్ కీలకంగా మారనుంది. అతనిపై విమర్శలు తగ్గాలంటే బ్యాట్ ఝులిపించాల్సిందే.పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఆడనుండగా.. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్పిన్నర్లుగా ఆడనున్నారు. వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్‌కు అవకాశం దక్కనుంది. హిట్టర్ గురించి ఆలోచిస్తే జితేష్ శర్మ తుది జట్టులోకి వస్తాడు. స్పెషలిస్ట్ పేస్ బౌలర్‌గా బుమ్రా ఆడనున్నాడు. ఒకవేళ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌పై వేటు పడుతుంది. సౌతాఫ్రికాతో మూడో వన్డేలో కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. కానీ టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతను బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

**భారత్ తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్

**భారత టీ20 టీమ్**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, పాక్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు గ్యారీ కిర్‌స్టన్ సిద్ధం!వాషింగ్టన్ సుందర్.

# పాక్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు గ్యారీ కిర్‌స్టన్ సిద్ధం!

భారత జట్టుకు 2011లో ప్రపంచ కప్ అందించిన హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్‌ను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తమతో చేర్చుకుంది. ఈ దిగ్గజానికి పాకిస్తాన్ తగిన గౌరవం ఇస్తుందని అందరూ భావించినా అది జరగలేదు. బదులుగా ఆయనకు పరాభవం ఎదురైంది. పాకిస్తాన్ క్రికెట్ జట్టు నుంచి ఎదురైన ఈ మోసం తర్వాత గ్యారీ కిర్‌స్టన్‌కు కొత్త ఉద్యోగం లభించింది. టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు ఆయనకు కీలక బాధ్యత అప్పగించారు.దక్షిణాఫ్రికాకు చెందిన ప్రపంచ కప్ విజేత కోచ్ గ్యారీ కిర్‌స్టన్‌కు పాకిస్తాన్ జట్టు ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇవ్వలేకపోయింది. ఇప్పుడు గ్యారీ ఆ చేదు అనుభవాన్ని దాటుకొని ముందుకు సాగుతున్నారు. టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు ఒక జట్టుకు చాలా పెద్ద బాధ్యతను ఆయన స్వీకరించారు. ఈ టోర్నమెంట్‌లో ఆయన తన కొత్త జట్టుతో టీమిండియాకు సవాల్ విసరాలని చూస్తున్నారు. ముఖ్యంగా గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టుకు ఆయన గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తున్నారు.టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు గ్యారీ కిర్‌స్టన్‌ను నమీబియా క్రికెట్ జట్టు తమకు సలహాదారుగా నియమించుకుంది. భారత్, శ్రీలంకలలో జరగబోయే ఈ టోర్నమెంట్‌లో నమీబియా జట్టు గ్రూప్–%ూా%లో ఉంది. ఈ గ్రూప్‌లో నమీబియాతో పాటు భారత్, పాకిస్తాన్, నెదర్లాండ్స్, అమెరికా జట్లు ఉన్నాయి. ఈ గ్రూప్ నుంచి టాప్ 2 స్థానాల్లోకి రావాలంటే గ్యారీ కిర్‌స్టన్ కొత్త జట్టు నమీబియా..ఆయన పాత జట్లైన భారత్ లేదా పాకిస్తాన్‌లలో కనీసం ఒక జట్టునైనా ఓడించాల్సి ఉంటుంది. కిర్‌స్టన్‌కు పాకిస్థాన్ జట్టు నుంచి ఎదురైన అవమానం దృష్ట్యా ఆయన పాక్ జట్టును ఓడించి తనను తాను నిరూపించుకోవాలని భావించే అవకాశం ఉంది. గ్యారీ కిర్‌స్టన్ తన కోచింగ్ కెరీర్‌లో అనేక పెద్ద జట్లకు సేవలు అందించారు. ఆ అనుభవం ఇప్పుడు నమీబియా జట్టుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.నమీబియా జట్టుకు సలహాదారుగా మారిన తర్వాత గ్యారీ కిర్‌స్టన్ మాట్లాడుతూ.. "క్రికెట్ నమీబియాతో కలిసి పనిచేయడం నాకు నిజంగా సంతోషాన్ని ఇచ్చింది. హై-పెర్ఫార్మెన్స్ క్రికెట్ వాతావరణాన్ని సృష్టించాలనే వారి నిబద్ధత, పట్టుదల నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి కొత్త స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ క్రికెట్ స్టేడియం.. జాతీయ జట్టు ప్రపంచంలోని అత్యుత్తమ క్రికెట్ దేశాలతో పోటీ పడేలా చూడడానికి వారు ఎంతగా కట్టుబడి ఉన్నారో నిరూపిస్తుంది. వారి సీనియర్ పురుషుల జాతీయ జట్టు బాగా ఆడుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగబోయే టీ20 ప్రపంచ కప్ కోసం వారి సన్నాహాల్లో విలువను జోడించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను," అని కిర్‌స్టన్ అన్నారు.

# కుదిరితే రుక్మిణి.. లేదంటే భాగ్య శ్రీ..!




టాలీవుడ్ లో కొత్త భామల సందడి కనిపిస్తుంది. మొన్నటిదాకా స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కాస్త వెనక్కి తగ్గగా అందరి చూపు ఈ కొత్త హీరోయిన్స్ వైపు మళ్లింది. అందులో ముఖ్యంగా ఒక ఇద్దరి హీరోయిన్స్ గురించి సోషల్ మీడియాలో రెగ్యులర్ డిస్కషన్ జరుగుతుంది. ఇంతకీ ఎవరా ఇద్దరు అంటే ఒకరు భాగ్య శ్రీ బోర్స్ కాగా.. మరొకరు రుక్మిణి వసంత్. ఈ అందాల భామల ఇద్దరు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నారు.కాంతారా చాప్టర్ 1 తో రుక్మిణి సౌత్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అది చాలదు అన్నట్టుగా అమ్మడు ఎన్ టీ ఆర్ నెక్స్ట్ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. తారక్ తో సినిమా అంటే టాలీవుడ్ లో స్టార్ రేంజ్ దక్కినట్టే లెక్క. రుక్మిణికి తెలుగు యూత్ లో ఉన్న ఫాలోయింగ్ చూసి దర్శక నిర్మాతలంతా ఆమె కోసం క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది. రుక్మిణి కూడా టాలీవుడ్ లో తన సత్తా చాటేందుకు రెడీ అవుతుంది.ఇక భాగ్య శ్రీ బోర్స్ కూడా తెలుగు యువత మనసులు గెలిచింది. రీసెంట్ గా రాం తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో మెప్పించింది అమ్మడు. కెరీర్ లో ఒక్క సాలిడ్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీకి తిరుగు ఉండదు. అందుకే నెక్స్ట్ పాన్ ఇండియా సినిమాలనే టార్గెట్ చేసుకుందని తెలుస్తుంది. భాగ్య శ్రీ ఖాతాలో ఒక భారీ హిట్ పడితే మాత్రం సౌత్ లో ఆమె టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని చెప్పొచు.రుక్మిణి వసంత్, భాగ్య శ్రీ బోర్స్ ఎవరి బలాలు వారివి. కాకపోతే రుక్మిణి గ్లామర్ కన్నా తన నటనతో ఎక్కువ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఐతే భాగ్య శ్రీ నుంచి ఆడియన్స్ గ్లామర్ షో కూడా ఆశిస్తున్నారు. అమ్మడు కూడా అందుకు రెడీ అన్నట్టుగానే ఉంది. తొలి సినిమా మిస్టర్ బచ్చన్ లోనే భాగ్య శ్రీ గ్లామర్ ఎటాక్ ఆడియన్స్ ని ఫిదా చేసింది.సో ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా తెలుగులో వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలని కోరుతున్నారు. భాగ్య శ్రీ నెక్స్ట్ అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. రుక్మిణి వసంత్ ఎన్టీఆర్ తో డ్రాగన్ చేస్తుండగా ఆ నెక్స్ట్ కూడా స్టార్ సినిమాలు డిస్కషన్ జరుగుతున్నట్టు తెలుస్తుంది.రుక్మిణి ఆల్రెడీ స్టార్స్ తో నటిస్తుంది కాబట్టి భాగ్య శ్రీతో పోలిస్తే కాస్త అడ్వాన్స్ గా ఉంది. ఐతే భాగ్య శ్రీ గ్లామర్ షో మాత్రం ఆడియన్స్ ని తెగ డిస్టర్బ్ చేస్తుంది. అమ్మడి ఖాతలో ఒక్క సూపర్ హిట్ పడినా భాగ్య శ్రీ రేంజ్ మారిపోతుందని చెప్పొచ్చు.

# ఎన్టీఆర్ కోసం ఆ బాలీవుడ్ బ్యూటీ దిగుతోందా?

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ అనగానే బాక్సాఫీస్ దగ్గర వైబ్రేషన్స్ మొదలవుతాయి. 'ఆర్ఆర్ఆర్', 'దేవర' తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై పాన్ ఇండియా లెవెల్ లో ఆసక్తి నెలకొంది. కేజీఎఫ్, సలార్ లాంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత నీల్ ఎలాంటి కథతో వస్తున్నాడా అని ఫ్యాన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటివరకు బయటకు వచ్చిన చిన్న చిన్న లీక్స్ సినిమా రేంజ్ ఏంటో హింట్ ఇచ్చాయి.అయితే తాజాగా ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తున్న ఒక కొత్త రూమర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్ లోనే ఒక బెంచ్ మార్క్ మూవీగా నిలబెట్టాలని ప్రశాంత్ నీల్ కసితో పని చేస్తున్నారు. అందుకే స్క్రిప్ట్ విషయంలో చాలా ఎక్కువ సమయం తీసుకున్నారు. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్ గూస్ బంప్స్ తెప్పించేలా డిజైన్ చేస్తున్నారట. నీల్ ఇప్పటివరకు తీసిన సినిమాల కంటే ఇది చాలా భిన్నంగా, ఇంకాస్త పవర్ ఫుల్ గా ఉండబోతోందని ఇన్ సైడ్ టాక్.అయితే ఈ కథలో ఒక సర్ ప్రైజ్ ఎలిమెంట్ కూడా ప్లాన్ చేశారట. ఈ సినిమాలో ఒక పవర్ ఫుల్ గెస్ట్ రోల్ ను ప్రశాంత్ నీల్ డిజైన్ చేశారని తెలుస్తోంది. కథ మలుపు తిరిగే కీలక సమయంలో ఈ పాత్ర ఎంట్రీ ఇస్తుందని సమాచారం. నిడివి తక్కువే అయినా, ఇంపాక్ట్ మాత్రం గట్టిగా ఉండేలా ఈ క్యారెక్టర్ ను రాసుకున్నారని టాక్.లేటెస్ట్ సమాచారం ప్రకారం, ఈ స్పెషల్ రోల్ కోసం బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కాజోల్ ను సంప్రదించాలని చిత్ర యూనిట్ భావిస్తోందట. ఆమె నటన, స్క్రీన్ ప్రెజన్స్ ఆ పాత్రకు సరిగ్గా సరిపోతాయని నీల్ ఫిక్స్ అయ్యారట. ఒకవేళ కాజోల్ గనక గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఈ కాంబినేషన్ వెండితెరపై సంచలనం సృష్టించడం ఖాయం. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక అప్డేట్ లేదు.మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందిస్తున్నారు. యాక్షన్ సీక్వెన్స్ లు నెవ్వర్ బిఫోర్ అనేలా ఉంటాయట. నీల్ ఆస్థాన సంగీత దర్శకుడు రవి బస్రూర్ ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. ఆయన ఇచ్చే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎన్టీఆర్ ఎలివేషన్స్ ను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లడం పక్కా.కాజోల్ ఎంట్రీ వార్త నిజమో కాదో తెలియాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే. కానీ ఈ రూమర్ మాత్రం సినిమాపై బజ్ ను మరింత పెంచేసింది. షూటింగ్ దశలోనే ఇంత క్రేజ్ సంపాదించుకున్న ఈ ప్రాజెక్ట్, రిలీజ్ టైమ్ కి ఇంకెన్ని రికార్డులు బద్దలు కొడుతుందో చూడాలి.



# ఆ సినిమాకి వివాదం కలిసొచ్చిందా..!



బాలీవుడ్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న ఈ సమయంలో వచ్చిన మరో మూవీ దురంధర్. రణ్వీర్ సింగ్ హీరోగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాపై బాక్సాఫీస్ వర్గాల వారు మాత్రమే కాకుండా ప్రేక్షకులు సైతం అంచనాలు పెట్టుకున్నారు. కానీ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది అంటూ రివ్యూలు వస్తున్నాయి. హీరో రణ్వీర్ సింగ్ కెరియర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ మూవీగా రూపొందింది. కానీ ఆ స్థాయిలో సినిమా లేదు అనేది కొందరి మాట. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాకు వసూళ్ల పరంగా సాలిడ్ నెంబర్స్ నమోదు అవుతున్నాయి. మరోవైపు సోషల్ మీడియాలో సినిమాకు సంబంధించి ఒక వర్గం వారు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు, అలాగే మరోవైపు సినిమా చుట్టూ వివాదాలు నడిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి అనే పుకార్లు వినిపిస్తున్నాయి. వీటన్నిటి వల్ల సినిమాకు మంచి జరుగుతుందని, అందుకే సినిమాకు కలెక్షన్స్ పరంగా సంతృప్తికరమైన నెంబర్స్ నమోదు అవుతున్నాయని బాక్సాఫీస్ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ఇటీవల సినిమాకు సంబంధించి ప్రముఖ బాలీవుడ్ మీడియా పర్సన్ అనుపమ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె సినిమా విషయంలో తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. సినిమాలోని లోటుపాట్లను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. సినిమా మొత్తం కూడా తీవ్రమైన యాక్షన్స్ సన్నివేశాలు ఉన్నాయని, అంతేకాకుండా కొన్ని అనుచిత సన్నివేశాలు కూడా ఉన్నాయి అంటూ రివ్యూ ఇచ్చింది. ఆ రివ్యూ పై సీనియర్ నటుడు పరేష్ రావాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా ద్వారా అనుపమ చోప్రాను ఉద్దేశిస్తూ మిస్ ఇర్రిలవెంట్ గా ఉండడం వల్ల మీరు అలసిపోయారా అని అర్థం వచ్చేట్లు పోస్ట్ చేశాడు. అతడి పోస్ట్ ను చాలా మంది విమర్శిస్తుంటే మరికొందరు పాజిటివ్గా కామెంట్స్ చేస్తున్నారు. సినిమా గురించి ఎవరి అభిప్రాయం వారు చెప్పవచ్చు.. అది సోషల్ మీడియా అయినా మరే ప్లాట్ ఫామ్ అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా రివ్యూ ఇవ్వచ్చు. రివ్యూ ఇచ్చిన వారిని ఇలా విమర్శించడం ఎంతవరకు కరెక్ట్ అంటూ కొందరు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు.గత రెండు రోజులుగా ఈ విషయమై సోషల్ మీడియాలో జనాలు రెండుగా విడిపోయి మరి కామెంట్స్ తో తెగ చర్చించేస్తున్నారు. కొందరు అనుపమ చోప్రా కి మద్దతుగా నిలిస్తే మరి కొందరు మాత్రం సినిమా విషయంలో పాజిటివ్గా కామెంట్స్ చేస్తూ సీనియర్ నటుడు పరేష్ రావెల్ కి మద్దతుగా నిలుస్తున్నారు. జనాలు రెండుగా విడిపోయి సోషల్ మీడియా ద్వారా మాట్లాడుకోవడంతో ఎక్కువ మందికి సినిమా రీచ్ అవుతుందని, తద్వారా సినిమాలో ఏముంది అసలు అనే ఆసక్తి కొందరిలో కలుగుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. తద్వారా సినిమాకు మంచి ఓపెనింగ్స్ లభించాయని.. వీక్ డేస్ లో కూడా సినిమా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు వివాదం హెల్ప్ అవుతుంది అంటూ కొందరు మాట్లాడుకుంటున్నారు. సినిమా గురించి ఇప్పటికే చాలామంది చాలా రకాలుగా విమర్శలు చేశారు. ఆ మధ్య ఒక వ్యక్తికి సంబంధించిన బయోపిక్ అంటూ ప్రచారం జరగడం వల్ల సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇప్పుడు ఆ విషయం కూడా ప్రస్తావనకు రావడంతో ఆ వ్యక్తి గురించి ఇందులో ఎంత వరకు చూపించారు అనే విషయాన్ని తెలుసుకోవడానికి కొందరు సినిమాను చూడాలని అనుకుంటున్నారు.బాలీవుడ్ లో ఈ మధ్యకాలంలో వచ్చిన స్పై థ్రిల్లర్ మాదిరిగానే ఈ సినిమా ఉంది అంటూ ప్రేక్షకుల నుండి రివ్యూ వస్తుంది. భారత రా ఏజెంట్ పాత్రలో హీరో కనిపించాడు. సినిమా మూడున్నర గంటలకు పైగా నిడివి ఉండడం ను కొందరు విమర్శిస్తుంటే మరికొందరు యాక్షన్ సన్నివేశాలను ఇష్టపడే వారు మాత్రం సినిమాకు నిడివి ప్లస్ అంటున్నారు. ఎక్కువ శాతం మంది ప్రేక్షకులు మాత్రం యాక్షన్ సీన్స్ డోస్ ఎక్కువ అయింది అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సినిమా విడుదలకు ముందు ఇది బయోపిక్ అనే ప్రచారం జరిగింది. కానీ సినిమా విడుదల తర్వాత అలాంటిది ఏం లేదు అని క్లారిటీ వచ్చేసింది. సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తున్న సమయంలో చెప్పినట్లుగా సినిమాలో అన్ని వర్గాల వారు చూసేందుకు గాను అన్ని రకాల ఎలిమెంట్స్ లేవు అనేది కొందరి అభిప్రాయం. సినిమాలకు ఈ మధ్య కాలంలో కంటెంట్ సరిగా లేకున్నా వివాదాలతో పబ్లిసిటీతో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఈ సినిమాకు కావాలని చేస్తున్నారా... లేదా అనుకోకుండా జరుగుతుందో కానీ వివాదం వల్ల కాస్త మంచి జరుగుతుంది అని అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM